ప్రజాశక్తి

బుధవారం 27 ఆగస్టు 2025   8 పేజీలు

గుంటూరు   పల్నాడు

కొన్నది 40 శాతం లోపే!

- పొగాకు కొనుగోళ్లలో మందగమనం
- రైతుల వద్ద 5700 టన్నులే కొనుగోలు
- మార్క్‌ఫెడ్ కొనుగోళ్లకూ చెల్లించని నగదు

పెదకాకానిలోని కొనుగోలు కేంద్రంలో పొగాకు నాణ్యతను పరిశీలిస్తున్న జెసి (ఫైల్)

చివరి కాడ వరకూ పొగాకు కొంటామని ప్రభుత్వం చెప్పింది. కొనుగోళ్లు ప్రారంభించిన మూణ్ణెల్లలో ఇప్పటిదాకా ప్రభుత్వం, కంపెనీలు కలిపి కొన్నది కేవలం 5700 టన్నులే కాగా ఇది మొత్తం ఉత్పత్తిలో 40 శాతంలోపే. మిగిలినది అమ్ముడుపోక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కంపెనీలతో కొనుగోలు చేయించటంలో ప్రభుత్వం విఫలమైంది.

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లాలో ఈ ఏడాది 14 వేల ఎకరాల్లో 3731 మంది రైతులు దాదాపు 15.45 మిలియన్ కేజీల పొగాకు దిగుబడిని సాధించారు. సాధారణంగా ఫిబ్రవరి - మే మధ్యకాలంలో క్రయ విక్రయాలు పూర్తవుతాయి. కానీ ఈ ఏడాది కంపెనీలు కొనుగోలు చేయకుండా చేతులెత్తేశాయి. రైతులు, సంఘాలు నెలలతరబడి పెద్ద ఎత్తున ఆందోళనలు చేయటంతో ప్రభుత్వం దిగివచ్చి మార్క్‌ఫెడ్ ద్వారా చివరి కాడ వరకూ కొనుగోలు చేస్తామని ప్రకటించింది. జూన్‌లో గుంటూరు, పెదకాకానిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చిన పొగాను పూర్తిగా కొనకుండా తేమ శాతం పేరుతో, నాణ్యత లేదని 30 శాతంపైగా పంటను తిప్పి పంపించారు. దీంతో రవాణా ఛార్జీలు భరించలేక మిగిలిన రైతులు కొనుగోలు కేంద్రాలకు తేవటానికి భయపడు తున్నారు. చాలామంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నా తమకు పిలుపు రాలేదని అంటున్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా 2188 టన్నులు కొనుగోలు చేయగా, కంపెనీలు 3500 కొన్నాయని అంచనా. మిగిలినది ఎప్పుడు కొంటారో ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే ఆలస్యం కావటంతో నాణ్యత తగ్గిపోతుంది.

ప్రస్తుతం గ్రామాల్లో వందల మంది రైతులు పొగాకును విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నా మార్క్‌ఫెడ్‌గానీ, కంపెనీలుగానీ ముందుకు రావట్లేదు. కొనుగోలు కేంద్రాల్లో తిరస్కరించిన పొగాకును కొందరు రైతులు చేసేదిలేక క్వింటాల్ రూ.2-3 వేలకు దళారులకు తెగనమ్ముకున్నారు. రైతులవద్ద ఇంకా

▶ 2లో

మిర్చి నర్సరీ

మిర్చి సాగుకు విముఖత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మిర్చి సాగుపై ఉమ్మడి గుంటూరు జిల్లాలో రైతులు విముఖంగా ఉన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూణ్ణెల్లవుతున్నా మిర్చి సాగు విస్తీర్ణం ఏమంతగా లేదు. ఉమ్మడి జిల్లాలో సాధారణ విస్తీర్ణం 1.60 లక్షల ఎకరాలు ఉండగా 2019 నుంచి 2023 వరకు రెండు లక్షల ఎకరాల వరకు సాగైంది. గతేడాది 1.40 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఈ ఏడాది ఇప్పటి వరకు ఐదువేల ఎకరాల్లోనే సాగైంది. గతేడాది ధరలు తగ్గుదలతో రైతులు మిర్చి సాగుకు సుముఖంగా లేరని అధికారులు చెబుతున్నారు.

2019 నుంచి 2023 వరకు కనీస ధర రూ.18 వేలు, గరిష్ట ధర రూ. 27 వేల వరకు పలికింది. గత ఏడాది గరిష్ట ధర రూ.18 వేల వరకు పలికింది. ఈ ఏడాది కనీస ధర రూ.9 వేలు, గరిష్ట ధర రూ.13 వేలు వరకు ఉంది. ఎకరాకు రూ.2 లక్షల నుంచి రెండున్నర లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. సగటున 15 క్వింటాళ్ల దిగుబడి వచ్చినా ధర లేక గిట్టుబాటు కాక ఒక్కో రైతు ఎకరాకు రూ.లక్ష వరకు నష్టపోయారు. ఈ ఏడాది ధరలు భారీగా పడిపోగా ప్రస్తుత ఖరీఫ్‌లో మిర్చి సాగుకు రైతులు వెనుకడుగు వేస్తున్నారు. ప్రధానంగా కౌలు రైతులు, సన్న, చిన్నకారు రైతులు మిర్చి సాగుకు విముఖత వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మిర్చి మార్కెట్‌లో ధరలు స్థిరంగా

▶ 2లో

గుంటూరులో గణపతి మట్టి ప్రతిమలు పంపిణీలో ఎమ్మెల్యే గల్లా మాధవి

గణపతి మట్టి ప్రతిమల పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వినాయక చవితి సందర్భంగా గుంటూరు ఫినిక్స్ మాల్ వద్ద మట్టి గణపతి విగ్రహాలను గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు సహజ పదార్థాలతో తయారైన మట్టి విగ్రహాలను వాడితే పర్యావరణాన్ని రక్షించవచ్చని అన్నారు. ప్రతి చిన్న ప్రయత్నమూ ప్రకృతి

▶ 2లో

రేపు విద్యుత్ అమర వీరుల సంస్మరణ సభ

ప్రజాశక్తి-గుంటూరు

విద్యుత్ పోరాట అమరవీరుల సంస్మరణ సభ ఈనెల 28న ఉదయం 10 గంటలకు గుంటూరు లాడ్జి సెంటర్ వద్ద నిర్వహిస్తున్నట్లు వామపక్ష పార్టీల నాయకులు తెలిపారు. మంగళవారం బ్రాడీపేటలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం, సిపిఐ నగర కార్యదర్శులు కె.నళినీకాంత్, ఎ.అరుణ్‌కుమార్ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు నరసింహారావు, సిపిఐ (ఎంఎల్) నాయకులు కోటయ్య, ఎంసిపిఐ (యు) నాయకులు నాగలక్ష్మి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో భాగంగా 2000 సంవత్సరం, ఆగస్టు 28న హైదరాబాద్‌లో బషీర్‌బాగ్ వద్ద జరిగిన పోరాటంపై ప్రభుత్వం పోలీసు కాల్పులు జరిపిందని, కాల్పుల్లో విష్ణువర్ధన్‌రెడ్డి, రామకృష్ణ, బాలస్వామి ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. నాటి పోరాట ఫలితంగా దాదాపు 15 ఏళ్లపాటు ఏ ప్రభుత్వమూ విద్యుత్ చార్జీలు పెంచలేదన్నారు. రాష్ట్ర విభజన అనంతరం టిడిపి, వైసిపి ప్రభుత్వాలు ట్రూ అప్, ఇందన సర్దుబాటు ఛార్జీల పేరుతో వినియోగదారులపై రూ.వేలాది కోట్లు భారం మోపిందని విమర్శించారు.

విలేకర్లతో మాట్లాడుతున్న వామపక్ష పార్టీల నాయకులు

విద్యుత్ రంగం ప్రైవేటీకరణ కోసం స్మార్ట్ మీటర్లను తెచ్చారని, వాటికి అయ్యే ఖర్చును కూడా ప్రజల నుండే వసూలు చేస్తారన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ చార్జీలు పెరుగుతాయన్నారు. ప్రస్తుత విద్యుత్ భారాలపై విద్యుత్ అమర వీరుల స్ఫూర్తితో పోరాడాలని, సంస్మరణ సభలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వామపక్షపార్టీల నాయకులు బి.ముత్యాలరావు, కోటేశ్వరరావు, ఖాశింషహీద్ పాల్గొన్నారు.

విన్నపాన్ని ఆలకించి.. తండాను సందర్శించి..

- రామాంజనేయపురంలో పల్నాడు కలెక్టర్ పర్యటన
- స్థానికంగానే పాఠశాల నిర్వహణకు హామీ
- నూరుశాతం సబ్సిడీతో ఇళ్లకు సోలార్ పరికరాలు అమర్చాలని, ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు

ప్రజాశక్తి - బెల్లంకొండ

అసలే అటవీ ప్రాంతం.. ఆపై రోడ్లు, ఇతర వసతులేమీ లేవు.. రాకపోకలకు అవస్థ పడుతున్నాం.. మా పిల్లలు ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవడానికి అవస్థ పడుతున్నారు.. అందుకుని మా ఊళ్లోనే చదువుకునేలా చూడాలనే రామాంజనేయపురం తాండా వాసుల విజ్ఞప్తికి పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సానుకూలంగా స్పందించారు. ఎస్టీల విన్నపంపై గ్రామాన్ని కలెక్టర్ మంగళవారం సందర్శించారు. గ్రామదదర్శిలో

▶ 2లో

స్థానికులు, అధికారులతో సమావేశమైన కలెక్టర్ అరుణ్‌బాబు

గణపతి మట్టి ప్రతిమల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

కోసం పెద్ద మార్పు తెస్తుందని, ఇలాంటివి భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ పులి శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ సజీల, తులసి యోగేష్, దాసరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 54 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మెగా జాబ్‌మేళా నిర్వహించారు. 12 కంపెనీలు చేపట్టిన ఇంటర్వ్యూల్లో 142 మంది పాల్గొనగా 54 మందిని వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సంజీవరావు తెలిపారు. ఎంపిడిఒ టి.శివసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని సూచించారు. అనంతరం ఎంపికైన వారికి స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా నియామక ఉత్తర్వులు అందజేశారు.

కిట్స్ అక్షర్‌లో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్

ప్రజాశక్తి-గుంటూరు : యనమదలలోని కిట్స్ అక్షర్ కళాశాలలో ఎఐసిటిఈ, అటల్ సహకారంతో నెక్ట్స్‌జెన్ కమ్యూనికేషన్‌పై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఆన్‌లైన్‌లో నిర్వహించారు. జిజి, 6జిల అడ్వాన్స్ సిస్టం, నెట్‌వర్కింగ్, ఎంఎంటిసి సిస్టమ్స్, విఎల్ఎస్ఐ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ఆధారతి మైక్రోవేవ్ సిస్టమ్స్ ఉపయోగాలను వివరించారు. కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రెటరీ కోయి శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకోటయ్య, ప్రోగ్రామ్ కన్వీనర్ డాక్టర్ కె.ఆంజనేయులు, డాక్టర్ ఎ.రాఘవరాజు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మేడికొండూరు : పేరేచర్ల జంక్షన్ ఎల్ఎన్ఎస్ కాలనీకి చెందిన బత్తుల ఏడుకొండలు (45) మద్యానికి బానసవడంతో కుటుంబీకులు మందలించినందుకు ఇటీవల ఎలుకల మందు తిని ఆత్మహ త్యాయత్నం చేశాడు. ఆయన్ను గుంటూరు ప్రభుత్వాస్పత్రికి తరలించుగా మంగళవారం మృతిచెందారు. మృతునికి భార్య, పిల్లలున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని కాశీనాయన సత్రం వద్ద ఈనెల 24వ తేదీన మరణించిన మహిళ మృతదేహాన్ని ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. సమాచారాన్ని అందుకున్న ఆదర్శ ఫౌండేషన్ వారు అంత్యక్రియలు నిర్వహించారు. పివీ సురేష్‌బాబు మాట్లాడుతూ ఇలాంటి కార్య క్రమాలకి ఆదర్శ ఫౌండేషన్, మానవ సేవాసమితి స్పందిస్తున్నందుకు ఆ సంస్థ సభ్యులకి ప్రేమపూర్వక సర్వీస్ సెల్యూట్ చేస్తున్నా మని తెలిపారు. పీవీ సురేష్ బాబు వ్యవస్థాపక అధ్యక్షులు పువ్వాడకృష్ణ, ఆదర్శ ఫౌండేషన్ సభ్యులు గుంటకల అంజి, నరగాయపాలెం అంజి, గుంటకల నాగరాజు పాల్గొన్నారు.

విద్యాసంస్థలకు ఐడిబిఐ బ్యాంక్ ఫర్నిచర్ వితరణ

ప్రజాశక్తి - మంగళగిరి : సామాజిక భద్రత (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా మంగళగిరి న్యూ బ్యాంక్ కాలనీ కాండ్రు కమల మున్సిపల్ హైస్కూల్లో ఐడీబీఐ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం కాండ్రు కమల హైస్కూల్, వీవర్స్ కాలనీ మున్సిపల్ హైస్కూల్, వెంకటరెడ్డిపాలెం ఎంపీపీ పాఠశాలలకు సుమారు రూ.లక్షా 75 వేలతో బీరువాలు, టేబుళ్లు, ర్యాకులు, కుర్చీలు అందజేశారు. బ్యాంక్ రీజనల్ మేనేజర్ సాయికృష్ణ, మంగళగిరి, తాడేపల్లి ఎంఇఒలు ఉషారాణి, నాగేశ్వరరావు హాజరయ్యారు. సాయికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలను కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం నాగార్జున, బ్యాంక్ బ్రాంచ్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

దత్తత తీసుకున్న పాఠశాలలో పల్నాడు కలెక్టర్ పరిశీలన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షిస్తున్న కలెక్టర్

తరగతిలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మెరుగ్గా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఉపాధ్యాయులను ఆదేశించారు. నరసరావుపేట పట్టణ సమీపంలో కలెక్టరేట్‌కు కూత వేటు దూరంలో తాను దత్తత తీసుకున్న శంకర భారతీపురం జిల్లా పరిషత్ పాఠశాలను కలెక్టర్ మంగళవారం మరోసారి సందర్శించారు. ప్రతిఒక్క విద్యార్థితో మాట్లాడి విద్యాభ్యాస పరిస్థితిని సమీక్షించారు. విద్యార్థుల అభ్యాసన స్థాయిని అంచనా వేసేందుకు సబ్జెక్టుల వారీగా వివిధ ప్రశ్నలు అడిగారు. చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సిలబస్ పూర్తి చేయడం మీద కంటే పాఠాలు అర్థమయ్యేలా బోధించడం, ప్రాథమిక అంశాలపై పట్టు సాధించేలా చేయడంపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని చెప్పారు. వారంలో కనీసం రెండసార్లు ఈ పాఠశాలను సందర్శించి బోధనా పద్ధతులను సమీక్షించాలని డిఇఒ చంద్రకళను ఆదేశించారు.

హక్కులతోపాటు రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించాలి : సిఐటియు

ప్రజాశక్తి - కొల్లిపర

సమావేశంలో మాట్లాడుతున్న భావన్నారాయణ

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్‌ల వల్ల కార్మిక హక్కులకు ప్రమాదం ఏర్పడిందని, కోడ్‌లను తిప్పికొట్టేందుకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని సిఐటియు నాయకులు ఎన్.భావన్నారాయణ పిలుపునిచ్చారు. వివిధ రంగాల కార్మికులతో స్థానిక ఆరెమండ వారి కళ్యాణ మండపంలో మంగళవారం సమావేశం నిర్వహించగా భావన్నారాయణ మాట్లాడారు. హక్కులతోపాటు రాజ్యాంగం, రాజ్యాంగ విలువల పరిరక్షణకు కార్మికులు సిద్ధమవ్వాలన్నారు. అనంతరం శ్యామ్ మాట్లాడారు. సమావేశానికి ఎం.శివసాంబిరెడ్డి అధ్యక్షత వహిచంగా జయప్రద, నిర్మల జ్యోతి, కె.చంద్రశేఖర్, ఎం.రమేష్, కె.శివలీల, హైమావతి, రమణ, సంతోష కుమారి పాల్గొన్నారు.

మిర్చి సాగుకు విముఖత

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతున్నాయి. సీజన్ ముగిసిన తరువాత ధరలు స్వల్పంగా పెరిగాయి. ఈ పెరుగుదల గత 20 రోజులుగా కొనసాగుతోంది. ప్రస్తుతం కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసిన సరుకు ఎక్కువగా యార్డుకు వస్తుంది.

వేసవి సెలవులు అనంతరం గత నెల 10 నుంచి ఇప్పటి వరకు గత రెండున్నర నెలలుగా యార్డుకు సగటున రోజుకు 45 నుంచి 50 వేల బస్తాలు వస్తున్నాయి. మంగళవారం 60,157 టిక్కీల సరకు వచ్చింది. ఇందులో 58,321 టిక్కీలు అమ్ముడుపోగా ఇంకా పాత నిల్వలతో కలిపి 11,337 టిక్కీలు నిల్వ ఉన్నాయి. ప్రస్తుతం కనీస ధర క్వింటాళ్ రూ.10 వేలు, గరిష్ట ధర రూ.14,500 వరకు కొనసాగుతోంది. నాన్ ఎసి కామన్ వెరైటీల్లో గరిష్ట ధర రూ.14 వేల వరకు ఉంది. ఎసి వెరైటీల్లో కామన్ రకాలు కొన్ని రకాలకు కనీస ధర రూ.10,500, గరిష్ట ధర రూ.15,400 వరకు పలికింది. స్పెషల్ వెరైటీ తేజ క్వింటాళ్ కనిష్ట ధర రూ.10 వేలు, గరిష్ట ధర రూ.15,300 వచ్చింది. బాడిగ రకం కనిష్ట ధర రూ.10 వేలు, గరిష్ట ధర రూ.14 వేలు పలుకుతోంది. గత నెలలో ఈ ధరలు రూ.9 వేలు, రూ.12 వేలుగా ఉన్నాయి. గత 20 రోజుల నుంచి ఈ పెరుగుదల కొనసాగుతోంది. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ఉన్న 132 కోల్డ్ స్టోరేజీల్లో దాదాపు 60 వేల టిక్కీలు నిల్వ ఉన్నాయి. గత గతరెండు నెలల కాలంలో దాదాపు 30 లక్షల టిక్కీలు విక్రయించారు. వీటిల్లో వ్యాపారులు, రైతులకు చెందినవి వున్నాయి. ఈ ఏడాది ఆర్డర్లు ఉన్నా ఆర్డర్లు లేవనే సాకుతో మిర్చి వ్యాపారులు సిండికేట్ అయ్యి ధరలు తగ్గించారనే ఆరోపణలు వచ్చాయి. 2023 వరకు క్వింటాళ్‌కు కనీస ధర రూ.18 వేల వరకు పలకగా గతేదాది కనీస ధర రూ.13 వేలకు తగ్గింది. ఈ ఏడాది కనీస ధర రూ.9 వేలకు తగ్గింది. సీజన్ ముగిసిన తరువాత కొన్ని రోజులుగా ధరలు కొంత మేరకు పెరిగాయి. ప్రతి ఏటా సీజన్‌లో రైతుల వద్ద కొనుగోలు చేసేటప్పుడు ధరలు తగ్గించడం, ఆ తరువాత పెంచడం పరిపాటైంది.

కొన్నది 40 శాతం లోపే!

(మొదటి పేజీ తరువాయి)

జేసీకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

దాదాపు 50శాతం నిల్వలు ఉన్నాయి. ఒక్క పెదనందిపాడులోనే వంద మంది రైతుల వద్ద పొగాకు ఉన్నట్లు తెలిసింది. ఆశించిన స్థాయిలో రైతులకు ధర కూడా రాలేదు. కొనుగోలు కేంద్రాలలో 3 గ్రేడులుగా విభజించి, వాటికి రూ.12 వేలు, రూ.9 వేలు, రూ.6 వేలు ధర నిర్ణయించారు. అయితే ఎక్కువ మందికి రూ.6 వేలు ధర వచ్చిందని వాపోతున్నారు. అత్యధిక ధర ఒకటి రెండు శాతం మందికే వచ్చిందని రైతులు అంటున్నారు. కనీస ధర కూడా ఇవ్వకుండా తిరస్కరించటం శోచనీయం.

రైతులకు జమకాని నగదు

మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన పొగాకుకు సంబంధించి రైతులకు ఇంత వరకూ ఒక్క రూపాయి చెల్లించలేదు. పంట కొనుగోళ్ల ఆలస్యమై ధర తగ్గి, నష్టాన్ని చూసిన రైతులు, అమ్మిన పొగాకు తాలూక నగదు రాకపోవటంతో ఖరీఫ్ పెట్టుబడి లేక ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే రైతులకు నగదు చెల్లించాలని కోరుతున్నారు. జిల్లాలో మార్క్‌ఫెడ్‌కు 2800 టన్నుల లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించింది. ఇప్పటి దాకా 1063 రైతుల నుండి 2188 టన్నులు కొన్నారు. ఇంకా 600 టన్నులు కొనుగోలు చేయాల్సి ఉంది. అయితే పొగాకు అమ్మిన రైతులకు రూ.16.5 కోట్లు చెల్లించాల్సి ఉంది. మార్క్‌ఫెడ్‌కు కేటాయించిన లక్ష్యంలో మిగిలినది వారంలోగా కొనుగోలు పూర్తయ్యే అవకాశం ఉందని రైతులు, కంపెనీలతో మంగళవారం జరిగిన సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భార్గవ్‌తేజ అన్నారు. రైతుల వద్ద ఉన్న పొగాకు కొనుగోలుకు కంపెనీలు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం చెప్పిన విధంగా చివరి కాడ వరకూ కొనుగోలు చేయాలని, కంపెనీలతోనూ కొనుగోలు చేయించాలని, కొనుగోలు కేంద్రాల్లో తిరస్కరించొద్దని, ప్రస్తుత పంట నిల్వలపై మండీలు పరిశీలించి నివేదిక తయారు చేసి, కొనుగోళ్ల వేగవంతం చేయాలని జెసిని రైతు సంఘాల నాయకులు కె.అజయ్‌కుమార్, డాక్టర్ కొల్లా రాజమోహన్, కల్లూరి శ్రీనివాసరావు, కళ్లం రాజశేఖర్‌రెడ్డి కోరారు.

న్యాయవాది నిర్బంధంపై నిరసన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

బాపట్ల న్యాయవాది టి.విజయ్ కుమార్‌ను బాపట్ల పట్టణ పోలీసులు దుర్భాషాలాడటంతోపాటు, అక్రమంగా నిర్బంధించారని, ఆ పోలీసులపై చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సత్తెనపల్లి తాలూకా న్యాయస్థానం ప్రాంగణంలోని న్యాయదేవత విగ్రహం వద్ద నాలుగు న్యాయస్థానాల్లో మంగళవారం విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ మాట్లాడుతూ బాపట్లలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న విజయ్ కుమార్‌ను బాపట్ల పట్టణ సిఐ రాంబాబు, ఎస్ఐ విజయ్ కుమార్ అనుచితంగా ప్రవర్తించారని, వారిపై సత్వరం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చిన్నం మణిబాబు, షేక్ జానీ ఖాజావలి, షేక్ నాగులా, మహంకాళి కోటేశ్వరమ్మ, న్యాయవాదులు దాసరి జ్ఞాన్‌రాజ్‌పాల్, సయ్యద్ అబ్దుల్ రహీమ్, దివ్వేల శ్రీనివాసరావు, జూపల్లి శేషయ్య, జొన్నలగడ్డ విజయ్ కుమార్, రాజవరపు నరసింహరావు, గుజ్జర్లపూడి సురేష్, ఇ.ఏడుకొండలు, బాదరబోయిన వెంకటేశ్వర్లు, ఆకుల నాగార్జున, ఎక్కిరాల మురళీ, వీరాంజనేయులు, సాయి శ్రవణ్ పాల్గొన్నారు.

రోడ్లపై కంకర రాళ్లు పడకుండా చూడాలి

ప్రజాశక్తి-గుంటూరు

కంకర రవాణా వాహనాలు తప్పనిసరిగా నగర పరిధిలోని రోడ్లపై కంకర రాళ్లు పడకుండా ట్రక్‌పై పరదాలు ఏర్పాటు చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. రోడ్లమీద పడిన రాళ్ల వలన వాహనాల రాకపోకలకు, పారిశుధ్య పనులకు తీవ్ర ఆటంకంగా ఉంటుందన్నారు. మంగళవారం నల్లపాడు, హౌసింగ్‌బోర్డ్ కాలనీ, ఎన్జీఓ కాలనీ, ఏటి అగ్రహారం తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. నల్లపాడులో సచివాలయ కార్యదర్శులతో మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కంకరగుంట ఆర్‌యుబి దగ్గర రైల్వే ట్రాక్ వైపు వ్యర్థాలు ఉండడం గమనించి శానిటరీ ఇన్స్పెక్టర్, కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యటనలో కార్పొరేటర్ చల్లా రాజ్యలక్ష్మీ, ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఈఈ కోటేశ్వరరావు, డిఈఈ వెంకటరమణ పాల్గొన్నారు.

విన్నపాన్ని ఆలకించి.. తండాను సందర్శించి..

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా నిర్మాణం పూర్తి చేసుకున్న పాఠశాల భవనంలో వెంటనే తరగతులు ప్రారంభమయ్యేలా చూడాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. వినాయక చవితి అనంతరం పాఠశాలను ప్రారంభించుకుందామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలోని ప్రజలు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామానికి సరైన రోడ్డు వసతి లేకపోవడం, విద్యుత్ బిల్లులు ఎక్కువగా వస్తుండడం, జ్వరాలు, వైద్య సేవలు అందక ఇబ్బందులు, తాగునీటి సమస్యలను స్థానికులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వీటికి కలెక్టర్ స్పందిస్తూ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని, పిఎం సూర్యఘర్ ద్వారా ఇళ్లకు వంద శాతం సబ్సిడీతో సౌర విద్యుత్ ఏర్పాటు చేయాలని, తాగునీటి సరఫరా కోసం ఆర్వో ప్లాంటును నిర్మించాలని, వైద్య సిబ్బంది గ్రామాన్ని సందర్శించి సేవలు అందించాలని, సర్వే నిర్వహించి గ్రామ కంఠం హద్దులు తేల్చాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి, డీఈవో చంద్రకళ, డిఆర్‌డిఎ పీడీ ఝాన్సీరాణి, డిఎంహెచ్ఒ రవి, డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి, తహశీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో శ్రీనునాయక్, ఏపీఎం ఉషశ్రీ, పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ జి.వీరయ్య పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

నేను వాసిరెడ్డి అనిల్ కుమార్. తండ్రి సాంబశివరావు కోనూరు గ్రామం, అచ్చంపేట మండలం, పల్నాడు జిల్లా. నా పేరుమీద గుంటూరు సిటీ, పెద్ద పలకలూరు గ్రామ డి.నెంబర్ 411/1బి లో 344 చదరపు గజాలు ఖాళీ స్థలం ప్లాటు ఉన్నది. ఆ స్థలముకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ అన్నింటినీ కవర్లో పెట్టుకొని ద్విచక్ర వాహనంపై బయలుదేరి మా గ్రామమైన కోనూరు గ్రామం నుంచి జిరాక్స్ తీసుకునేందుకు క్రోసూరు బయలుదేరాను. మార్గం మధ్యలో క్రోసూరు సంత దగ్గరకు వచ్చిన తర్వాత చూసుకున్నాను నా దగ్గర ఉన్నటువంటి ఒరిజినల్ డాక్యుమెంట్స్ దస్తావిజు నెంబర్. 3666/2002 . 10085/2014 రెండు దస్తావేజులు కలిగినటువంటి కవర్ మార్గమధ్యంలో జారిపడిపోయినవి తిరిగి ఎంత వెతికినా దొరకలేదు దొరికిన వారు ఈ కింది నెంబర్ కి తెలియజేయగలరు.

ఇట్లు
వాసిరెడ్డి అనిల్ కుమార్
సెల్‌నెం.9160878736

బహిరంగ ప్రకటన

నా క్లయింటయిన గుంటూరు నగరవాసి గుంటుపల్లి అప్పారావు గారి కుమారుడు గుంటుపల్లి అంబరీస్ వలన నాకు లభించిన సమాచారం మేరకు అందరికీ తెలియజేయునది ఏమనగా...

బండారుపల్లి గ్రామ కాపురస్తుడైన గుంటుపల్లి అప్పయ్య గారి కుమారుడు గుంటుపల్లి సాంబయ్య గారు ది. 5-1-1999వ తేదీన ఒక అనే రిజిష్టరు వీలునామా ద్వారా దిగువ షెడ్యూలు స్థిరాస్తిని నాకు సర్వ హక్కులతో చెందచేసినారు. నా క్లయింటు మైనరు అయినందున నా క్లయింటు తండ్రిగారు గుంటుపల్లి సాంబయ్య గారి కుమారుడు అప్పారావును పరిమిత అనుభవం హక్కులతో గార్డియన్‌గా చూపి వీలునామాను ఎటువంటి మార్పులు చేర్పులు, రద్దు పరచకుండానే ది. 10-6-2010న మరణించినారు. కాని వాస్తవ్యమునకు నా క్లయింటు ది. 05-09-2005 న మైనార్టీ తీరి మేజరు అయిన వెంటనే సదరు గుంటుపల్లి సాంబయ్య గారు స్వయంగా షెడ్యూలు ఆస్తిని స్వాధీన పరచినాడు. సదరు గుంటుపల్లి అప్పారావు వాస్తవ్యులు మరుగుపరిచి తనకు హక్కులేని షెడ్యూలు ఆస్తిని సదరు గుంటూరు వాస్తవ్యులు వల్లంబొట్ల వెంకటశివ రామకృష్ణ ప్రసాదు గారి భార్య వెంకట సూర్యకుమారి గారికి విక్రయ దస్తావేజు వ్రాసినట్లు నా క్లయింటు బంధువుల ద్వారా తెలియ వచ్చినది. కావున సదరు గుంటుపల్లి అప్పారావు గారు చేసిన అక్రమ రిజిష్టరు నా క్లయింటును బైండు చేయజాలదనియు, సదరు వెంకట సూర్యకుమారి గారు లావాదేవీలు జరిపినను చెల్లవనియు, వాటికి నా క్లయింటు బాధ్యుడు కాదనియు అట్లుగాక ఎవరైన ఎటువంటి లావాదేవీలు ఎవరితోనైనా దిగువ షెడ్యూలు పై జరిపిననూ, జరిపించిననూ చట్ట ప్రకారం నా క్లయింటు జరుపు చట్టపరమైన చర్యలకు వారే బాధ్యులగుదురనియు హెచ్చరించటమైనది.

షెడ్యూలు

గుంటూరు జిల్లా, రిజిస్ట్రేషన్ డి॥ నల్లపాడు సబ్ డి తాడికొండలోని బండారుపల్లి డి.నెం. 257/2లో య.1.43 మెట్ట భూమికి హద్దులు.
తూర్పు : గుంటుపల్లి కోటేశ్వరరావు వగైరాలు
దక్షిణం : వల్లభనేని అరుణ వగైరాలు
పడమర : గుంటుపల్లి సాంబయ్య వగైరాలు
ఉత్తరం : బత్తుల మంగాయమ్మ భూమి

కె.గోపాలకృష్ణ,
అద్వకేటు,
6/18, బ్రాడీపేట, గుంటూరు.
సెల్ : 9885450193.

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ (జూనియర్ డివిజన్) గారి కోర్టులో
O.S. NO:336/2021

బిట్వీన్ :
షేక్ జాన్బి మరియు ఇతరులు మరియు ...వాదులు
మరియు
షేక్ సుభాని మరియు ఇతరులు. ...ప్రతివాదులు
To,
R14) షేక్ ఫజులూన్ W/o అల్లాబక్షు, R/o D.No; 4/20, బ్రాడీపేట గుంటూరు పట్టణం మరియు జిల్లా.
R16) షేక్ అబ్దుల్ జబ్బార్ S/o లేట్ మహబూబ్, R/o D.No. 15-6-30, పనస తోట, నరసరావుపేట పట్టణం.
R18) షేక్ జిక్రియా S/o లేటు మహబూబ్, రోడ్ నెంబర్ 5, మధురానగర్ కాలనీ, నేరేడుమెట్ల X రోడ్స్, సికింద్రాబాద్- 500094 మరియు ప్రస్తుతం C/o షేక్ అబ్దుల్ జబ్బర్, D.No; 15-7-12/A, పనస తోట, నరసరావుపేట పట్టణం, గుంటూరు జిల్లా.

పై నెంబర్ దావాలో మీకు శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వులు ప్రకారం ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున ఈ పేపర్ ప్రకటన ద్వారా పై కోర్టు వారి ఎదుట ది. 12-09-2025 న ఉదయం 10:30 గం.ని లకు హాజరు కాబడి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్ష మందు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియ జేయడమైనది.

వాయిదాతేది : 12-09-2025

ఇట్లు.
ఎస్.జి ఎస్.పి నాగేశ్వరరావు,
అడ్వకేట్, నరసరావుపేట,
పల్నాడు జిల్లా.

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A. 816/2025 in O.S. 183/2025

Between :
వుయ్యూరు ప్రసన్న లక్ష్మి ....వాది
మధ్య
వుయ్యూరు సాంబిరెడ్డి ... ప్రతివాది
టు :
వుయ్యూరు సాంబిరెడ్డి, తండ్రి : శ్రీమన్నారాయణరెడ్డి, చుండూరు గ్రామం, చుండూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబరు దావాలోను I.A. 816/2025 లోను మీకు శ్రీ కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు పంపవలసినదిగా శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 22-9-2025 తేదీకి వాయిదా వేసివున్నారు. సదరు వాయిదారోజు ఉదయం10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల శ్రీ కోర్టువారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 22-9-2025

ఇట్లు
మాదినేని రామ్‌ప్రసాద్,
పిటీషనరు/వాది తరపు న్యాయవాది,
సెల్ : 9246469955.

ప్రకటన

మా క్లయింట్ దాసరి వెంకటేశ్వర్లు S/o వెంకట స్వామి గారు గౌరవనీయులైన ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), నరసరావుపేట వారి కోర్టులో పర్మినెంట్ ఇంజంక్షన్ కొరకు O.S. No.53/2024 అనే దావాను దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మొదటి ప్రతివాదిగా ఆత్మకూరి పెద్దిశెట్టి, రెండవ ప్రతివాదిగా ఆత్మకూరి రమాదేవి మరియు మూడవ ప్రతివాదిగా తవ్వా వెంకట నాగ మారుతి కిరణ్ లను చూయించియున్నారు. మా క్లయింట్ మీలో మూడవ వారైన తవ్వా వెంకట నాగ మారుతి కిరణ్ కు ఎన్ని సార్లు గౌరవనీయులైన కోర్టు ద్వారా సమన్లు పంపినను, తీసుకొనక కాలయాపన చేయుచున్నారని, కావున గౌరవనీయులైన కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి మూడవ ప్రతివాది అయిన తవ్వా వెంకట నాగ మారుతి కిరణ్ గారికి ఈ దినపత్రిక ద్వారా నోటీసు పంప వలసిందిగా ఉత్తర్వులు జారీ చేసి యున్నారు. కావున సదరు ఉత్తర్వులను అనుసరించి మీరు ది.29-09-2025 వ తేదీ ఉదయం గం.10.30 ని. లకు పైన తెలిపిన గౌరవనీయులైన కోర్టు వారి ఎదుట హాజరై మీకు గాల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమందు దావా తీర్మానం చేయబడునని మీకు తెలియజేయడమైనది.

MUPPALLA RAVIKANTH, B.Com,B.L
S.RAMA HANUMANTHA REDDY
B.Com,L.LB
Advocates,
Station Road, NARASARAOPET
Cell No. 9440213550

పురపాలక సంఘ కార్యాలయము, పొన్నూరు
బహిరంగ వేలం ప్రకటన

ఆర్.ఓ.సి. నెం:39/2001/ఏ1 **తేదీ: 25-08-2025.**

పొన్నూరు పురపాలక సంఘ పరిధిలోని ఖాళీగా వున్న ఈ దిగువ తెలిపిన వివిధ షాపింగ్ కాంప్లెక్స్ లోని షాపులను '3' సం॥ల కాలమునకు లీజుకు ఇచ్చుటకు గాను నిర్వహించు వేలం ప్రకటనను గుంటూరు జిల్లా గజిట్ నోటిఫికేషన్ నెం:10, తేది: 20-01-2020 లోని నియమనిబంధనలు అనుసరించి 3 సంవత్సరముల కాలమునకు లీజుకు ఇచ్చుటకు గాను తేది:04-09-2025 గురువారము ఉదయం 11:00 గం. లకుపురపాలక సంఘ కార్యాలయము నందు శ్రీయుత కమిషనర్ గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును.

క్రమ సంఖ్య	కాంప్లెక్స్ పేరు	ఖాళీగా షాపులు
1.	శ్రీ రాజీవ్ గాంధీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్	8,10,11,18,19,22.
2.	శ్రీమతి ఇందిరాగాంధీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్	5,7,9A, 9B,14,19C.
3.	శ్రీ కొప్పాక వెంకయ్య ముందు షాపులు	1A, 4.
4.	శ్రీ కొప్పాక వెంకయ్య కూరగాయల మార్కెట్ స్టాల్స్	2,4,5,14,15,21,25,28,29,30,31, 34,35,37, 38,39,41,50,51, 54,55,59,61,68,69.

గమనిక: వేలం షరతులను మరియు వివరములను పురపాలక సంఘ కార్యాలయము పనిచేయు వేళల యందు రెవెన్యూ విభాగములో తెలుసుకొనవచ్చును.

సం/- యం. రమేష్ బాబు
పొన్నూరు పురపాలక సంఘం.

శ్రీ కనిగిరి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
నోటీసు
అండర్ ఆర్డరు 26 రూలు 13 ఆఫ్ సివిలు ప్రొసీజరల్ కోడ్
I.A.NO.1539/2024 in FDP 04/2024 IN O.S.NO.34/2014

మందలపు అల్లూరిరెడ్డి ... పిటీషనర్/వాది
మరియు
శ్రీ.ఊట రమణయ్య మరియు ముగ్గురు
... రెస్పాండెంట్/ప్రతివాదులు
టు,
శ్రీ.ఊట రమణయ్య,
తండ్రి: వెంకటసుబ్బయ్య,
ఇంటి నెంబర్: 1బి4బి29/56, ముత్తయ్య గారి తోట, ఇస్కాన్ టెంపుల్ దగ్గర, బరంపేట, నరసరావుపేట, గుంటూరు జిల్లా గారికి,

పై నంబరున దావాలో శ్రీ కోర్టు వారు మీకు నోటీసులు పత్రికా ముఖంగా ఆదేశించి ఉన్నారు. కావున మీరు తేదీ.08-10-2025దిన ఉదయం గం.10.30 కు మీరు పైకోర్టు వారి ఎదుట స్వయంగా కానీ మీ లాయర్ ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షము ననే దావాను తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది: 08-10-2025

ఇట్లు
యం.వి.విజయ్ కుమార్,
వాది తరపు అడ్వకేట్,
కనిగిరి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9490729398

శ్రీ కనిగిరి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
నోటీసు
అండర్ ఆర్డరు 20 రూలు 18 ఆర్డర్ 26 రూలు 14(1) ఆఫ్ సివిలు ప్రొసీజరల్ కోడ్
I.A.NO.1538/2024 in FDP 04/2024 IN O.S.NO.34/2014

మందలపు అల్లూరి రెడ్డి ...పిటీషనర్/వాది
మరియు
శ్రీ. ఊట రమణయ్య మరియు ముగ్గురు
... రెస్పాండెంట్/ప్రతివాదులు
టు,
శ్రీ.ఊట రమణయ్య,
తండ్రి: వెంకటసుబ్బయ్య,
ఇంటి నెంబర్: 1బి4బి29/56, ముత్తయ్య గారి తోట, ఇస్కాన్ టెంపుల్ దగ్గర, బరంపేట,
నరసరావుపేట, గుంటూరు జిల్లా గారికి,

పై నంబరున దావాలో శ్రీ కోర్టు వారు మీకు నోటీసులు పత్రికా ముఖంగా ఆదేశించి ఉన్నారు. కావున మీరు తేదీ.08-10-2025దిన ఉదయం గం.10.30 కు మీరు పైకోర్టు వారి ఎదుట స్వయంగా కానీ మీ లాయర్ ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షము ననే దావాను తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది: 08-10-2025

ఇట్లు
యం.వి.విజయ్ కుమార్,
వాది తరపు అడ్వకేట్,
కనిగిరి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9490729398

ఎఆర్ కానిస్టేబుల్ సూసైడ్ వీడియో హల్‌చల్

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల రూరల్ పరిధిలో పనిచేస్తున్న ఎఆర్ కానిస్టేబుల్ షరీఫ్ సూసైడ్ వీడియో మంగళవారం వైరల్ అయింది. తన దగ్గర ఓ మహిళ రూ.రెండు లక్షల 70 వేల రూపాయలు తీసుకున్నదని, ఆ డబ్బులు తిరిగి చెల్లించమని అడిగితే ఆమె, ఆమె భర్త తనమీద ఎస్సీ ఎస్టీ కేసు పెడతామని బెదిరింపులకు దిగారని వాపోయాడు. తాను తన భార్యకు అన్యాయం చేసి, ఈ మహిళతో సహజీవనం చేశానని తెలిపాడు. తనమీద డి.ఎస్.పి కి, ఎస్పీకి ఆమె తప్పుడు ఫిర్యాదులు చేసిందని, తనకు ఆత్మహత్య శరణ్యమని, తన చావుకు వారిదే బాధ్యత అని వాపోయాడు. తాను పెద్ద తప్పు చేశానని, మంచి భార్యని దూరం చేసుకున్నానని, తను చనిపోయాక తనను పిల్లలను ఒక్కసారి వచ్చి చూసుకోవాలని భార్యని వేడుకున్నాడు. ఈ వీడియో వైరల్ కావడంతో పోలీసు వర్గాల్లో కలకలం రేగి ఎఆర్ కానిస్టేబుల్ షరీఫ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ చర్యల్లో భాగంగా మాచర్ల మండలం తాళ్లపల్లి బ్రిడ్జి వద్ద ఉన్న షరీఫ్‌కు కౌన్సిలింగ్ ఇచ్చి రూరల్ స్టేషన్‌కు తరలించారు. షరీఫ్‌పై సోమవారం నరసరావుపేట లోని ఎస్పీ కార్యాలయంలోనూ, మహిళా పోలీస్ స్టేషన్ లోనూ ఆ మహిళ ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఇరువర్గాల ఫిర్యాదులను తీసుకుంటున్నట్లు మాచర్ల రూరల్ సీఐ హఫీజ్ భాష తెలిపారు.

బైక్ మెకానిక్ ఆత్మహత్య

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక ఎంపిడిఓ ఆఫీస్ సమీపంలో మోటార్ సైకిల్ మెకానిక్ షెడ్ నడిపే షేక్ నాగుల (30) మంగళవారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రింగ్ రోడ్డు సెంటర్ రైలు కట్ట ప్రాంతంలో నివాసం ఉండే నాగులకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య పిల్లలు పుట్టింటికి వెళ్లి కొద్దిరోజులైంది. ఇంట్లో నాగుల, నాగుల స్నేహితుడు ఇద్దరు కలిసి మంగళవారం మద్యం సేవించినట్లు తెలిసింది.

కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పిస్తున్న లైన్స్ క్లబ్ ఫాస్టెస్ట్ గవర్నర్ అన్నపురెడ్డి కోటిరెడ్డి

కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

లైన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ మహానగర్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఇంటర్, పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమము పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకుమాను జేజప్ప అధ్యక్షతన జరిగింది. ఫాస్టెస్ట్ గవర్నర్ అన్నపురెడ్డి కోటిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో తాము కన్న కలలు సహకారం చేసుకోవడానికి ఇష్టపడి, కష్టపడి ఉన్నతంగా చదవాలని అన్నారు. ఉన్నత లక్ష్యాలు సాధనకు తమ ఆశయాలు సాధించే క్రమంలో సంకల్ప బలంతో కర్తవ్యాన్ని గుర్తు పెట్టుకొని, తమ శక్తి సామర్థ్యాలను నైపుణ్యాలుగా మార్చుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చేందుకు శక్తి వంచన లేకుండా కషి చేసుకోవాలని అన్నారు. అనంతరం 50 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కాకుమాను జోజప్ప, లైన్స్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, లైన్స్ డిస్టిక్ కో ఆర్డినేటర్ జవహర్లాల్, లైన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ మహానగర సెక్రటరీ లైన్ బెనర్జీ, చావా శ్రీనివాసరావు వందన సమర్పణ చేయగా, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ నరసరావుపేట 13వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
MVOP 90/2022

బిట్వీన్:
తవ్వ శ్రీనివాసరావు మరియు ఇతరులు... పిటీషనర్స్
మరియు
కోటి కూనరెడ్డి మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్
To,
R1 : కోటి కూనరెడ్డి, S/o సీతారామిరెడ్డి, R/o 3వ లైన్, గణపతి నగర్, సాయిబాబా రోడ్, గుంటూరు. (బస్ నెం.AP16W 2967 డ్రైవర్)
R2 : రాచమల్లి అంజిరెడ్డి S/o వెంకట రెడ్డి, R/o 4-5-94/1, 5వ లైన్, కొరెటిపాడు, గుంటూరు. (బస్ నెం.AP16W 2967 యజమాని)

పై నెంబరు పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా పై కోర్టువారి ఎదుట ది. 09-09-2025న ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేదా మీ న్యాయవాది ద్వారా గానీ హాజరు కాబడి మీకు గల ఆక్షేపనలు తెలుపుకొన వలెను. లేనియెడల మీకు పరోక్షంగా తీర్మానించబడును.

ఇట్లు
బి.సురేష్‌కుమార్,
అడ్వకేట్, నరసరావుపేట.
సెల్ : 9949934346

CHANGE OF NAME

I, Mohammed Asif Basha S/o Mohammed Ismail Basha, R/o. door No.17-10-45/1, Ananda paet 7th Lane,Ponnur road, Guntur-522003,Andhra Pradesh. In My educational certificate my name and my parents were incorrectly Recorded. My name is Md Asif Basha instead of Mohammed Asif Basha, My Father's name is Md Ismail Basha instead of Mohammed Ismail Basha and My Mother's name is Md Shameem instead of Mohammed Shameem.

Hence my name is known as Mohammed Asif Basha and my parents names were Mohammed Ismail Basha and Mohammed Shameem for all correction purposes.

క్రీడాకారుణులకు కిమ్స్ శిఖర హాస్పిటల్స్ యూనిఫాం

ప్రజాశక్తి - వినుకొండ

బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో స్థానిక నిర్మల (ఐసిఎస్ఇ) పాఠశాలలో శిక్షణ పొందుతున్న మహిళల సబ్ జూనియర్స్, సీనియర్స్ జట్లకు గుంటూరులోని కిమ్స్ శిఖర హాస్పిటల్, కిమ్స్ చక్ర హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్లు కె.జయకిషన్, డాక్టర్ టి.మహతి యూనిఫాంను మంగళవారం అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సిస్టర్ రాణి, సుపీరియర్ సిస్టర్ సిసిలి, ఉమ్మడి గుంటూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఇ.శంకర్రావు, సెక్రటరీ శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ జోనా నాయక్, కోశాధికారి కె.లక్ష్మీనారాయణ, సభ్యులు బి.చంద్రశేఖర్, జగదీష్‌రావు, ఏడీ ఆంజనేయులు, పీడీ రాధాకష్ణమూర్తి, శ్రీను పాల్గొన్నారు.

వినూత్నంగా వినాయకుడు

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణానికి చెందిన అంతర్జాతీయ చిత్రకారుడు బొద్దుచెర్ల ప్రసాదరావు వినాయక చవితి సందర్భంగా 'కదిలి- ఫల- గణేష్' అని నామకరణం చేసి బొమ్మ గీశారు. ఈయన గతంలోనూ చాలా రకాలుగా వివిధ ఆకృతుల్లో బొమ్మలేశారు.

ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థికి డిఎస్సీలో ప్రథమ ర్యాంకు

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఎ.ముప్పాళ్ల ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థి చందా సాంబశివరావు డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో గుంటూరు జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకు, జోన్-3 (గుంటూరు, ప్రకాశం, నెల్లూరు) జిల్లాల స్థాయిలో ఫిజికల్ డైరెక్టర్ విభాగంలో ప్రథమ ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు మంగళవారం తెలిపారు. చందా సాంబశివరావును కళాశాల సెక్రటరీ-కరస్పాండెంట్ మేదరమెట్ల రామ శేషగిరిరావు, అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, ఎం.దాస్, సిహెచ్ అరవింద్, ఎ.సాయిప్రసాద్ అభినందించారు.

ఉత్సాహంగా ఆటల పోటీలు

ప్రజాశక్తి-ఈపూరు

క్రీడా దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని ఎ.ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల నందు మంగళవారం ఆటోల పోటీలను ప్రారంభించారు. వాలీబాల్, త్రో బాల్ పోటీలను నిర్వహించగా విజేతలకు ఈనెల 29న సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేస్తామని ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు తెలిపారు. పోటీలను ధనలక్ష్మి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.నరసింహారావు, వ్యాయామ అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, సిహెచ్ అరవింద్, ఎ.సాయిప్రసాద్ పర్యవేక్షించారు.

ఉండాల్సింది 25 మంది.. ఉన్నది ఆరుగురు

ప్రభుత్వ పాఠశాలల్లో తీవ్రంగా ఉపాధ్యాయుల కొరత

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ప్రభుత్వ మేనేజ్ మెంటకు సంబంధించిన విజయపురిసౌత్, గురజాల, వినుకొండ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత, ప్రత్యేకించి సబ్జెక్టు టీచర్లు లేని కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మూడు పాఠశాలల్లోని కొంతమంది విద్యార్థులైతే ప్రైవేటు పాఠశాలల్లో చేరుతున్నారు. ప్రమోషన్ జాబితాలో ఈ మూడు పాఠశాలలకు ఉపాధ్యాయులు రావడం లేదు. ప్రభుత్వం మేనేజ్‌మెంట్‌లో ఇవ్వడానికి సరిపడా డీఎస్సీద్వారా కూడా మరలా ప్రమోషన్ ఎస్‌జిటిలు కూడా లేరు. ప్రస్తుత అన్ని ఖాళీ పోస్టులు చూపించక పోవడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు లేకతీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. పల్నాడు ప్రాంతాలో చదివే పిల్లలు ఎక్కువగా పేద మరియు వెనుకబడిన వర్గాలకు చెందినవారు. వీరి భవిష్యత్తు మెరుగుపడాలంటే ప్రస్తుత డీఎస్సీలో అన్ని ఖాళీ పోస్టులను భర్తీ చేయవలసి ఉంది. ముఖ్యంగా విజయపురిసౌత్ మారుమూల గ్రామమైనందున ఇక్కడకు ఉపాధ్యాయులు రావడం లేదు. 2018 డీఎస్సీలో 2 పోస్టులు మాత్రమే భర్తీ చేశారు. ప్రస్తుతం 13 ఖాళీలు ఉన్నాయి. నలుగురు మాత్రమే పని చేస్తున్నారు. వీరు 400 మంది విద్యార్థులకు ఎలా బోధన చేస్తారనే ప్రశ్నలు వస్తున్నాయి. గురజాలలో 16 మంది ఉపాధ్యాయులు పని చేయాల్సి ఉండగా ఆరుగురు, వినుకొండ ప్రభుత్వ పాఠశాలలో 25 మంది ఉపాధ్యాయులు గాను ఆరుగురు మాత్రమే పని చేస్తున్నారు. ఆయా పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్న అంగన్వాడీలు

అత్యుత్తమ సేవలందిస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి - రొంపిచర్ల

బుడిబుడి అడుగుల చిన్నారులకు విద్యపై అవగాహన కల్పించడంతో పాటు వారి శారీరక, మానసిక అభివృద్ధికి గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం, తల్లీబిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో ఏర్పాటైన అంగన్వాడీ కేంద్రాలు మెరుగైన సేవలు అందిస్తున్నాయి. మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు, ఆయాలు చిన్నారులను తమ సొంత బిడ్డల్లాగా విద్యాబుద్ధులు నేర్పించడం తోపాటు, తమ కేంద్రం పరిధిలోని బాలింతలు, గర్భిణులకు, మహిళలకు పౌష్టికాహారం అందించడమే కాకుండా ఆరోగ్యపరమైన సూచలిస్తు అండగా నిలుస్తున్నారు. ప్రస్తుతం మండల పరిధిలోని అన్నవరం, మునమాక, రొంపిచర్ల సెక్టార్లలో మొత్తం 77 కేంద్రాలు నడుస్తుండగా సుమారు 2900 మంది చిన్నారులు అక్షరాలు దిద్దుతున్నారు. 290 మంది గర్భిణులు, 200 మంది బాలింతలు ఆయా కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని, సేవలను పొందుతున్నారు. కొన్ని కేంద్రాల్లో సిబ్బంది కొరత ఉండడంతో వాటి భర్తీకి అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిసింది. అంగన్వాడీ కేంద్రాలను మరింత పటిష్టం చేయాలనే ఆకాంక్షను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

చిన్నారులతో ప్రత్యేక కార్యక్రమాలు

సాగర్‌కు తగ్గిన వరద

ప్రజాశక్తి - విజయపురిసౌత్

శ్రీశైలం జలాశయం నుండి నాగార్జున సాగర్ జలాశయానికి వరధనీటి ఉధృతి తగ్గింది. సాగర్‌కు ఎగువన శ్రీశైలం నుండి 161971 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా అదేమొత్తంలో నీటిని కిందికి విడుదల చేస్తున్నారు. ఇందుకుగాను నాగార్జునసాగర్ 14 క్రస్ట్ గేట్లను 5 అడుగుల వకు ఎత్తారు. కుడి కాల్వకు 9387 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 8807 క్యూసెక్కుల, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 33739 క్యూసెక్కులు, ఎస్-ఎల్‌బిసికి 2400 క్యూసెక్కులు, వరద కాల్వకు 300 క్యూసెక్కులు చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 585.90 అడుగుల వద్ద ఉంది. ఇందులో నిల్వ ఉన్న నీరు 300.0315 టీఎంసీలకు సమానం.

గోరంట్ల మేజర్‌కు ఆనుకుని ఉన్న కొండ పొలాల్లో మట్టి అక్రమ తవ్వకాలు

గోరంట్ల మేజర్ కాల్వ కట్టపై తిరుగుతున్న మట్టి టిప్పర్లు

అధికారులు వెళ్లినా ఆగని అక్రమార్కులు

ప్రజాశక్తి - నకరికల్లు

- అనుమతుల్లేకుండా యథేచ్ఛగా మట్టి తవ్వకాలు
- కరుగుతున్న గుట్టలు, బలహీనపడుతున్న కాల్వ కట్టలు
- కలెక్టర్ హెచ్చరికలూ పట్టని వైనం

అనుమతుల్లేకుండానే మట్టి అక్రమ తవ్వకాలు నకరికల్లు మండలంలో యథేచ్ఛగా సాగుతున్నాయి. మైనింగ్ దెబ్బకు కొండలు గుట్టలు మాయమాటమే కాక కాల్వలు, రహదారులు పూర్తిగా చిద్రమై మోకాళ్ల లోతు గుంతలు ఏర్పడ్డాయి. చల్లగుండ్ల వద్ద గల గోరంట్ల మేజర్ కాల్వపై రేయిబవళ్లు మట్టి లోడుతో భారీ టిప్పర్లు తిరుగుతున్నా పట్టించుకున్న వారు లేరు. మైనింగ్ నిర్వహిస్తే కాల్వ కట్టలు బలహీనమై కొన్ని రోజులకు పూర్తిగా దెబ్బతింటాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో మూడు గ్రామాల్లోనే మైనింగ్ నిర్వహించడానికి ప్రభుత్వ అనుమతులున్నాయి. అయితే అధికార పార్టీకి చెందిన నియోజకవర్గ స్థాయి ద్వితీయ శ్రేణి నేత బెదిరింపుల కారణంగా అక్కడ మైనింగ్ జరడం లేదనే ఆరోపణలున్నాయి. కానీ సదరు నాయకుని అనుచరులు మాత్రం ఎక్కడంటే అక్కడ ఇష్టారాజ్యంగా మట్టిని తవ్వి అమ్ముకుంటూ రూ.లక్షలు అర్జిస్తున్నారు. నకరికల్లు నుండి శివాపురం తండా వెళ్లే రహదారిలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద గల బ్రిడ్జి అక్రమ మైనింగ్ దెబ్బకు నెర్రెలిచ్చింది. ఈనెల12వ తేదీన పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు త్రిపురాపురం కొండ వద్ద జరుగుతున్న అక్రమ మైనింగ్‌ను గమనించారు. మైనింగ్‌ను సత్వరం నిలిపేసి వాహనాలు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేయించారు. దీంతో కొన్ని రోజులపాటు స్తబ్దుగా ఉన్న మైనింగ్ అక్రమార్కులు రెండ్రోజుల నుండి మళ్లీ తవ్వకాలు ప్రారంభించారు. మైనింగ్ జరుగుతున్న ప్రదేశానికి ఇతరులెవరైనా వెళ్తే బెదిరించి పంపిస్తున్నట్లు తెలిసింది.

మరోవైపు స్థానిక అధికారులకు తెలియకుండా అక్రమ మైనింగ్ జరగదని, ఇందుకు వారి సహకారమూ ఉందనే ఆరోపణలు వస్తున్నాయి. జిల్లాస్థాయి అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై తహశీల్దార్ పుల్లారావును వివరణ కోరగా... చల్లగుండ్లలో ఇటీవల అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నారనే సమాచారం తెలియడంతోనే ఆర్ఐ సిద్దయ్య, చల్లగుండ్ల వీఆర్వో లింగయ్య కలిసి వెళ్లి నిలువరించారని చెప్పారు. అనుమతులు లేకుండా మైనింగ్ నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే అధికారులు తనిఖీలకు వెళ్లినా అక్రమార్కులు మాత్రం మైనింగ్‌ను యథేచ్ఛగా కొనసాగించినట్లు తెలిసింది.

రేపు విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభలు

జయప్రదం చేయాలని మంగళగిరి, తాడేపల్లి వామపక్ష పార్టీల సమావేశంలో నాయకుల పిలుపు

మంగళగిరి సిపిఎం కార్యాలయంలో వామపక్షాల సమావేశంలో నాయకులు , తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో సిపిఎం, సిపిఐ నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి

ఈనెల 28వ తేదీన మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ జరుగుతుందని సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ నాయకులు మాట్లాడుతూ అన్నారు. మంగళవారం మంగళగిరి సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. 2002 సంవత్సరంలో ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో హైదరాబాదులో జరిగిన పోలీస్ కాల్పుల్లో ముగ్గురు చనిపోవడం జరిగిందని తెలిపారు. వారిని స్మరించుకుంటూ ఈనెల 28వ తేదీన మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో ఉదయం 11 గంటలకు సభ జరుగుతుందని వారు తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఆదాని స్మార్ట్ మీటర్ల పేరుతో విద్యుత్ వినియోగదారులను దారుణంగా దోపిడీ చేయడానికి పూనుకుందని అన్నారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా విద్యుత్ అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ఉద్యమించాలని వారు కోరారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్, సిపిఎం జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు జె వి రాఘవులు, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై కమలాకర్, ఎం బాలాజీ, సిపిఎం పట్టణ నాయకులు ఎస్ గణేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఏ ప్రభాకర్, సిపిఐ నాయకులు చిన్ని సత్యనారాయణ, సిపిఐ ఎంఎల్ నాయకులు కే కోటేశ్వరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి

28న విద్యుత్ అమరవీరుల సంస్మరణ సందర్భంగా తాడేపల్లి పట్టణంలో 8 ప్రాంతాల్లో జరిగే సమావేశాలను జయప్రదం చేయాలని సిపిఎం, సిపిఐ నాయకులు కోరారు. మంగళవారం తాడేపల్లి మేక అమరారెడ్డి భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రపంచ బ్యాంక్ ఆదేశాలకు తలొగ్గి 2000 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కరెంటు చార్జీలు పెంచిందని విమర్శించారు. చార్జీలు పెంపును వ్యతిరేకిస్తూ జరిగిన పోరాటంలో ముగ్గురు వీరులు అమరులయ్యారని చెప్పారు. నేడు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్, ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో దొంగ దెబ్బ తీసింది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటికి వ్యతిరేకంగా 28వ తేదీ గురువారం జరిగే ఆందోళనలో ఎక్కడికి అక్కడ ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తాడేపల్లి బోస్ బొమ్మ సెంటర్లో జరిగే నిరసన కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు పాల్గొంటారని చెప్పారు. విలేఖర్ల సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, డి వి భాస్కర్ రెడ్డి, వై బర్నబాస్, సిపిఐ నాయకులు టి వెంకటయ్య పాల్గొన్నారు.

ఆర్‌విఆర్ జెసిలో ర్యాగింగ్ అవగాహన మహోత్సవ్

ప్రజాశక్తి-గుంటూరు

ర్యాగింగ్ అనే పాశవిక చర్యను విడనాడి, స్నేహపూరిత వాతావరణంలో విద్యార్థుల విద్యాభ్యాసం కొనసాగిస్తూ, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె. మద్దినేని అన్నారు.జాతీయ ర్యాగింగ్ వ్యతిరేక దినోత్సవంలో భాగంగా ఆర్‌విఆర్ జెసిలో కళాశాల యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, పోస్టర్ ప్రెజంటేషన్, క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు.ర్యాగింగ్ తీవ్రమైన నేరమని, విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తుందని కళాశాల సెక్రటరీ రాయపాటి గోపాలకష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ అన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో మట్టితో తయారు చేసిన ప్రతిమలను పంపిణీ చేశారు.

పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో ప్రిన్సిపాల్

గుంటూరు ఛానల్ విస్తరణకు భూసేకరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ఛానల్ విస్తరణ, పొడిగింపునకు భూ సేకరణ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మంగళవారం ప్రాథమిక ప్రకటనకు అనుమతి ఇచ్చారు. భూ సేకరణకు మొత్తం రూ.100 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనాలు ఉండగా ఇప్పటి వరకు రూ.30.50 కోట్లు జిల్లా ఖజానాకు చేరాయి. మొత్తం నాలుగు విడతలుగా రూ.100 కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం తెలిపింది. భూ సేకరణ ప్రక్రియ ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. భూ సేకరణ ప్రాథమిక ప్రకటనపై అభ్యంతరాలను 60 రోజుల్లో ఇచ్చేలా నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. జిల్లాలోని పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరకూరు మండలాల పరిధిలో 11 గ్రామాలలో భూ సేకరణ చేయనున్నారు. తొలుత ఏడు గ్రామాల్లో 201.14 ఎకరాల భూ సేకరణకు నోటిఫికేషన్ విడుదలకు అనుమతి ఇచ్చారు. మిగిలిన నాలుగు గ్రామాలకు త్వరలో అనుమతి రానుంది. గత బడ్జెట్‌లో గుంటూరు ఛానల్‌కు రూ.100 కోట్లు కేటాయించగా ఈ నిధులు భూసేకరణకు ఇవ్వాలని నిర్ణయించారు. మార్చిలోగా ఈ నిధులన్నీ ఖర్చుపెట్టి భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు యోచిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మంగళవారం మాట్లాడుతు గుంటూరు ఛానల్ సమస్యపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఇటీవల సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు పయ్యావుల కేశవ్, నారా లోకేష్‌తో చర్చించారని, నిధులు మంజూరు చేయాలనికోరారని తెలిపారు. ఈ మేరకు తొలి విడత నిధులు మంజూరు అయ్యాయి. నిధులు మంజూరు చేసినందుకు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సిఎం చంద్రబాబునాయుడు, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

బీసీలపై దూళిపాళ్ల కక్ష సాధింపు తగదు

మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

పొన్నూరు నియోజకవర్గ బిసి కులాల నాయకులపై అక్రమ కేసులతో వేధిస్తున్న ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్రపై మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ధూళిపాళ్ల నరేంద్ర కక్ష పూరిత రాజకీయంతో కాకాని మండల ఎంపిపి శ్రీనివాసరావు పై అక్రమ కేసు బనాయించి 20 రోజులు రిమాండ్ పంపారని తెలిపారు. ఇటువంటి అక్రమ అరెస్టులకు తమ పార్టీ నాయకులు భయపడరన్నారు. బెయిల్ మీద బయటకు వచ్చిన ఎంపిపి శ్రీనివాసరావును కారుమూరి నాగేశ్వరరావు పరామర్శించారు. పొన్నూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, తాడికొండ నియోజకవర్గం సమన్వయకర్త వనమా బాల వజ్ర బాబు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పురుగు మందు షాపుల్లో కొనసాగుతున్న తనిఖీలు

ప్రజాశక్తి-గుంటూరు

వ్యవసాయ శాఖ అధికారులు పురుగు మందుల షాపులు, గోడౌన్లు, ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాల్లో చేపట్టిన తనిఖీలు మంగళవారం కూడా కొనసాగాయి. ఏటుకూరు రోడ్డులోని అమ్మ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలో రూ.2 లక్షల విలువైన నిషేదిత గ్లైఫోసెట్, ఇతర పురుగు మందులు సీజ్ చేశారు. అదే విధంగా ఏటుకూరు రోడ్డులోని బెస్ట్ అగ్రో లైఫ్‌లో తనిఖీలు చేపట్టారు. రికార్డులు, భౌతిక నిల్వలకు మధ్య స్టాక్ వ్యత్యాసం ఉండటంతో రూ.3.47 కోట్ల విలువైన పురుగుమందులను స్వాధీనం చేసుకున్నారు.

వివిఐటిలో మట్టి గణపతి ప్రతిమలు చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని నంబూరు గ్రామంలోని వివా పాఠశాలలో మంగళవారం చిన్నారులలో పర్యావరణ అనుకూల ఆలోచనలను పెంపొందించేందుకు 'మట్టి వినాయకుని పూజిద్దాం! భూమాతను రక్షిద్దాం' అంటూ విద్యార్థులకు మట్టిగణపతి విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు విగ్రహాల తయారీ విధానాన్ని విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 400 మంది విద్యార్థులు అందమైన వినాయక విగ్రహాలను తయారు చేశారు. నిర్ణీత సమయంలో ఆకర్షణీయ విగ్రహాలను తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కెమికల్ రంగులతో తయారు చేసే విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, సాంప్రదాయక మట్టి వినాయక విగ్రహాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించారు. కార్యక్రమంలో వివా డైరెక్టర్ ఎలేటి కమాండర్ కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ సిహెచ్ సరళ, ఐబి సంధానకర్త కె.మాధవి పాల్గొన్నారు.

వర్సిటీలో మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న విసి

పర్యావరణ పరిరక్షణకు ప్రయత్నం

ప్రజాశక్తి - ఏఎన్‌యు

సమాజంలోని ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఏఎన్యూ తాత్కాలిక ఉపకులపతి ఆచార్య కె. గంగాధరరావు వెల్లడించారు. ఏఎన్యూలోని పర్యావరణ శాస్త్రం విభాగం,సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ అండ్ ఇకలాజికల్ డెవలప్‌మెంట్ (సీడ్) ఆధ్వర్యంలో మంగళవారం విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఉపకులపతి ఆచార్య గంగాధరరావు, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం ఉచితంగా మట్టి వినాయకుని ప్రతిమలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి గంగాధరరావు మాట్లాడుతూ మానవ మనుగడతో పాటు, జీవుల మనుగడలో కూడా పర్యావరణం ఎంతో విలువైన పాత్రను పోషిస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణ మానవుల కనీస బాధ్యత అని చెప్పారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను జలాశయాల్లో నిమజ్జనం చేయటం వలన జలాశయాలు పెద్దయెత్తున్న కలుషితం కావటంతో పాటు, జీవుల మనుగడకు తీవ్ర విఘాతం కలుగుతుందని తెలిపారు. పర్యావరణశాస్త్రం గత ఐదేళ్లుగా మట్టి వినాయకుని ప్రతిమలు పంపిణీ చేయడం అభినందనీయమని గంగాధరరావు పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ సామాజిక భాధ్యతగా పరిగణించాలన్నారు. పర్యావరణ పరిరక్షణను భాధ్యతగా చేపట్టి గత ఐదేళ్లుగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న పర్యావరణశాస్త్రం విభాగాన్ని మిగిలిన విభాగాలు ఆదర్శంగా తీసుకోవాలని సింహాచలం సూచించారు. కార్యక్రమంలో పర్యావరణశాస్త్రం విభాగాధిపతి ఆచార్య స్వామి,ఆచార్య బ్రహ్మాజీరావు,దూరవిద్యా కేంద్రం సంచాలకులు ఆచార్య వి.వెంకటేశ్వర్లు, పరీక్షల సమన్వయకర్త ఆచార్య కె. రామచంద్రన్,అధ్యాపకులు డాక్టర్ సుభాషిణి, డాక్టర్ కె.శశిధర్, డాక్టర్ ప్రసన్న,డాక్టర్ శాంతి పాల్గొన్నారు.

తెనాలిలో మట్టిప్రతిమలు పంపిణీ చేస్తున్న కమిషనర్ లక్ష్మీపతి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. తెనాలి మున్సిపల్ కమిషనర్ లక్ష్మీపతి ముఖ్య అతిథిగా పాల్గొని 2 వేల మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై రోటరీ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. అనేక మంది చేతివృత్తుల కార్మికులకు, పాఠశాల విద్యార్థులకు ఉపకారవేతనాలు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయటం హర్షణీయమన్నారు. క్లబ్ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, వినాయక బొమ్మలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసి హానికరమైన సింథటిక్ రంగులు వేయడం పలు అనార్ధాలకు దారితీస్తోందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ, కోశాధికారి వెంపటి హరిప్రసాద్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సభ్యులు గుత్తా వెంకటరత్నం, కన్నెగంటి మురళి, పావులూరు రాంబాబు, ఐపిపి ఈదర శ్రీనివాసరావు, గుమ్మడి ప్రసాద్, అర్జున రాజేంద్రప్రసాద్, కిరణ్, శ్రీధర్ సుబ్బారావు, కీట్స్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మొక్కను దత్తత తీసుకుని సంరక్షించండి

ప్రజాశక్తి - నకరికలు

ప్రతి విద్యార్థి మొక్కను దత్తత తీసుకొని సంరక్షించాలని స్నేహ హస్తాల ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి శివరాం తెలిపారు. నకరికల్లులోని మెయిన్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం 200 మంది విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్, స్టేషనరీ, మొక్కల పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారి ఏసుబాబు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక విద్యార్థి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మొక్కల కోసం గ్రీన్‌టీ గార్డ్ ఏర్పాటు చేసి వాటి సంరక్షణ కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ టీ కొండారెడ్డి, ప్రధానోపాధ్యాయులు మేదరమెట్ల స్వామి, విద్యా కమిటీ చైర్మన్ హసీనా, ఇన్నయ్య, శ్రీనివాసరావు కామేశ్వరరావు మండల కోఆర్డినేటర్ బత్తిని మల్లికార్జునరావు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ పనులు పరిశీలన

ప్రజాశక్తి - పెదకూరపాడు

జలజీవన్‌మిషన్ కిందజరిగిన పనులనుడిపిఓ నాగేశ్వర రావు నాయక్ పరిశీలించారు. మంగళవారం ప్రభుత్వం ఆదేశాల మేరకు జల జీవన్‌మిషన్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డిపిఓ, ఎండిఓ, ఆర్డబ్ల్యూఎస్ డీఈ తనిఖీ చేశారు. పెదకూరపాడులో గృహాలకు వెళ్లి నీరు వస్తుందా లేదా పరిశీలించారు. కార్యక్రమంలో ఎండిఓ సోమయాజులు, డి ఈ శ్రీనివాసరావు, ఈవో పిఆర్‌డి శరత్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామారావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని బలుసుపాడు ప్రాథమిక పాఠశాలలో "డిలైట్ ఫ్యూచర్ ఆర్గనైజేషన్" ద్వారా వేమవరపు రమేష్-నినీషా విద్యార్థుకు ప్లేట్లు, గ్లాసులు మంగళవారం పంపిణీ చేశారు. వాటితో పాటుగా స్లేట్లు, నాలుగునోట్‌బుక్స్, పెన్సిల్స్, ఎరేజర్స్, జామెంట్రీ బాక్స్, క్రయాన్స్‌ను అందించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామసర్పంచ్ నల్లమేకల సాంబశివరావు మాట్లా డుతూ పేద విద్యార్థులకు డిలైట్ ఫ్యూచర్ ఆర్గనైజేషన్ ఎంతో ఉపయోగమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు.శ్రీనివాసరావు, టీచర్ కోటేశ్వరి టిడిపి నాయకులు ఘంటాప్రతాప్, మద్దినేనిచెన్నారావు, 75 తాళ్లూరు క్లస్టర్ సిఆర్‌ఎంటి శివ పాల్గొన్నారు.

'టిడిపితో విద్యాభివృద్ధి'

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యారంగం అభివృద్ధి తెలుగు దేశం పార్టీ ప్రభుత్వంతోనే జరిగిందని మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 14 సంవత్సరాల ముఖ్యమంత్రి హోదాలో 13సార్లు డీఎస్సీ నిర్వహించి రాష్ట్రంలో దాదాపు 1,85,000 ప్రభుత్వ టీచర్ల నియమకాలు చేపట్టి విద్యారంగాన్ని బలోపేతం చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే విజయవంతంగా మెగా డీఎస్సీ నిర్వహించి విద్యారంగానికి పూర్వవైభవం తెచ్చిన ఘనత విద్యా మంత్రి నారా లోకేష్‌కు దక్కించుకొన్నారన్నారు.

పర్సంటేజీలంటూ జీవనాధారంపై దెబ్బ

ఉన్న ఫలంగా ఆగిపోయిన సామాజిక పింఛన్లు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పర్సంటేజీలంటూ కూటమి ప్రభుత్వం వికలాంగులతో పరిహాస మాడుతోంది.. వీరిని ఓ ప్రభుత్వంలో పింఛన్‌కు అర్హులుగా... మరో ప్రభుత్వంలో అనర్హులుగా పరిగణిసున్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా వికలాంగుల జీవితాలకు భరోసా లేకుండా పోతోంది. ఏడాదిగా కూటమి ప్రభుత్వం పెంచిన పింఛను ఇచ్చింది. ప్రస్తుతానికి పర్సంటేజీల పేరుతో అంగవైకల్యు రకు వచ్చే పింఛనును నిలిపి వేశారు. అదేమంటే మీకు పర్సంటేజీ తగ్గిపోయిందంటు నోటీసులు పంపి అవిటి బతులపై చావు దెబ్బకొట్టారు. మీకు సెప్టెంబర్ 1వ తేదీ నుంచి పింఛను రాదన్నారు. దీంతో ఒక్కసారిగా వారి జీవి తాలు అల్లకల్లోలమయ్యాయి. పరిస్థితి ఎట్లా ఉందంటే శాశ్వత అంగవైకల్యం ఉన్నవారు సైతం ప్రస్తుతం నోటీసులు అందుకోవటంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వికలాంగుల బతుకుల్లో వెలుగులు నింపిందనుకున్న కూటమి ప్రభుత్వం వారిని మరింత కష్టాల్లోకి నెట్టింది. తమ జీవనోపాధి ఎలా అంటూ దివ్యాంగులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. నెలనెలా వచ్చే పింఛను మీదే మా బతుకులు ఆధారపడ్డాయి. పింఛను తీసేస్తే మేమెలా బతకాలని దీనంగా వేడుకుంటున్నారు. ఈ మేరకు గతంలో రూ. 2 వేలు ఉన్న వద్ధాప్య పింఛన్ రూ.4 వేలు, రూ.6వేలుగా ఉన్న డయాలసిస్ రోగులకు రూ. 10వేలు, వికలాంగులకు కనీస పింఛన్ రూ.4వేల నుంచి శాతం ప్రకారం పెంచి రూ.6 వేలు దాకా ఇస్తున్నారు. 14 నెలల తరువాత పర్సంటేజీలం టూ వారి జీవితంపై చావు దెబ్బ కొట్టి రాష్ట్రం మొత్తం పింఛన్లను రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2010 నుంచి పింఛన్ తీసుకుంటున్న వారినీ అనర్హులుగా ప్రకటించారు. పోలియో బాధితున్ని సైతం పింఛన్‌కు అనర్హులుగా ప్రకటించడం బాధాకరం. ఇప్పటికైనా రద్దు చేసిన పింఛన్లను పునరుద్ధరిం చాలని వికలాంగులు, ప్రజా సంఘాలు, నాయకులు కోరుతున్నారు.

వైకల్యం ఒకవైపు.. అనారోగ్యం మరో వైపు

నాకు తలలో రక్తం గడ్డ కట్టింది. 20 సంవత్సరాల నుంచి మందులు వాడుతున్నా. దానికి తోడు మోకాళ్ళ నొప్పులు కూడా వచ్చాయి. కుడి వైపు చేయి, కాలు సరిగ్గా పని చేయదు. పలు ఆసుపత్రుల్లో చూపించకున్నా ఏమాత్రం ఫలితం లేదు. చివరకు పిహెచ్‌సి ధ్రువీకరణ పత్రాల ద్వారా పింఛను తీసుకుని మందులకు ఉపయో గించుకుంటున్నా. ఇంతలో పిడుగులాంటి వార్త పెరిగిన ఖర్చులతో కుటుంబం గడవక మందులు కొనలేని పరిస్థితి. ప్రభుత్వం స్పందించి పింఛను పునరుద్ధరించాలి. సుమారు 430 వందల మంది వికలాంగులకు పింఛను తొలగించడం అన్యాయం. వికలాంగుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని వారికి వెంటనే పింఛన్ పున రుద్ధరించాలి.

శివకుమారి, బాధితురాలు.

ఓ వికలాంగుడు మాట్లాడుతూ నేను గత 20, 23 యేళ్లగా అంగవైకల్యత పింఛన్ తీసుకుంటున్నాను. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో రూ.6000లు పొందుతున్నా. ఈ డబ్బుతో హాస్పటల్, మందులు, ఇతర అవసరాలు తీర్చుకుంటున్నాను. ఒక్కసారిగా పింఛన్ రాదని చెప్పడంతో ఏమి చేయాలో దిక్కు తోచటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

ఎరువుల దుకాణాల్లో జిల్లా వ్యాప్తంగా తనిఖీలు

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని కనపర్రు సాతులూరు గ్రామా లలోని మైక్రోన్యూట్రియంట్, పురుగు మందుల తయారీ కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు మంగళవారం తనిఖీ చేశారు. సాతులూరులో ఎరువుల పాయింటును సందర్శించి పల్నాడు జిల్లాకు సంబంధించిన కేటాయింపులను పరిశీలించారు. ఈ పంట నమోదును పరిశీలించారు. ఎపిఎఐఎంఎస్ యాప్‌లో పిఇఎస్‌టి సర్వైలెన్స్ ప్రక్రియను, వివిధ రకాల మొబైల్ అప్లికేషన్ల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. హనుమంతరావు సహా య వ్యవసాయ సంచాలకులు జిల్లా వ్యవసాయాధికారి వారి కార్యాలయం, జిల్లా వ్యవసాయాధికారివారి కార్యాలయ సిబ్బంది శ్రీనివాససింగ్, వెంకట్రావు, మండలవ్యవ సాయాధికారి టి. శ్రీలత, వ్యవసాయ విస్తరణాధికారి జిపి శ్రీనివాస రావు, సాతులూరు గ్రామ వ్యవసాయ సహాయ కులు రమేష్ పాల్గొన్నారు. చిరుమామిళ్ల గ్రామంలోని ప్రైవేట్ ఎరువుల దుకాణాలు, గోదాములను నాదెండ్ల మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, తహశీల్దార్ ఎస్. చంద్రశేఖర్, ఎంపిడిఓ స్వరూపరాణి, ఎస్ఐ జి. పుల్లారావు, మండల వ్యవసాయాధికారి టి శ్రీలతతో కలిసి తనిఖీ చేశారు. భౌతిక నిల్వలు, బుక్ బ్యాలెన్స్, ఆన్‌లైన్ నిల్వలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

నకరికల్లు : ఎరువులు పురుగు మందులను అధిక ధరలకు విక్ర యిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేక అధికారి ఝాన్సీ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నకరికల్లోని ఎరువుల షాపులను మంగళవారం తనిఖీలు నిర్వ హించారు. ఎరువుల షాపుల లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు, ఈపాస్ మెషిన్‌లను పరిశీలించారు. ఈ సందర్భం గా ఝాన్సీ మాట్లాడుతూ డీలర్లు యూరియాను అధిక ధరకు విక్రయించిన, అమ్మకుం డా దాచి ఉంచి నల్ల బజారుకు తరలించినా చట్టపరమైన చర్యలు తీసుకొని వారి లైసెన్స్‌లను రద్దు చేస్తామన్నారు. అనంతరం పిఎసిఎస్ గోడౌన్ లోని ఎరువుల నిలువలను పరిశీలించారు. తనిఖీలలో పిడుగురాళ్ల సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణదేవరాయలు, తహశీల్దార్ పుల్లారావు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఈపూరు : ఎరువుల కృత్రిమ కొరత ష్టించే వారిపై చర్యలు ఉంటా యని మండల ప్రత్యేక అధికారి జిల్లా ఉద్యాన అధికారి ఐ.వెంకట్రావు తెలిపారు. మండలంలోని ఈపూరు, ముప్పాళ్ళ గ్రామాలలో ఎరువులు పురుగుమందు షాపులను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆయన మంగళవారం తనిఖీ చేశారు. ఈపూరులో మన గ్రోమోర్, రామకృష్ణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్,ఎ ముప్పాళ్ళ గ్రామంలోని ఈపూరు పిఎసిఎస్ గోదాములో ఎరువులను తనిఖీలు నిర్వహించి స్టాక్ రిజిస్టర్స్, బిల్లు పుస్తకాలు, ఈపాస్ మిషన్‌లో ఉన్న ఎరువుల నిల్వలు గోదాములో నిల్వ ఉన్న ఎరువులలో వ్యత్యాసాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ యూరియా, డిఎపి, కాంప్లెక్స్ ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. రైతులు అడిగిన ఎరువులను మాత్రమే విక్రయించాలని నాణ్యతలేని ఎరువులను అంటగట్టే ప్రయత్నం చేస్తే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. తనిఖీలలో ఆయనతోపాటు ఏవో ఆర్ రామారావు,ఉద్యాన అధికారి నబి రసూల్ పాల్గొన్నారు.

సత్తెనపల్లిలోని దుకాణంలో పరిశీలిస్తున్న అధికారులు

అచ్చంపేట : రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మకాలు జరపాలని మండల ప్రత్యేక అధికారి పి.మస్తానమ్మ అన్నారు గురువారం ఎరువుల దుకాణాల్లో తనిఖీల్లో భాగంగా అచ్చంపేటలోని మన గ్రోమోర్, తనిఖీలు నిర్వ హించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తహశీల్దార్ కె. శ్రీని వాసరావు, సిఐ కె. శ్రీనివాసరావు స్థానిక వ్యవసాయ అధి కారి పి వెంకటేశ్వర్లుతో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువుల నిల్వ లు సరిపడా ఉన్నాయని చెప్పారు.

సత్తెనపల్లి రూరల్ : ఎరువులకు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ కె.ఎస్ చక్రవర్తి హెచ్చరిం చారు. సత్తెనపల్లి మండల పరిధిలోని వ్యవసాయ రెవిన్యూ హౌసింగ్ పోలీస్ అధికారుల బృందం ఎరువుల దుకాణాలు, గోదాములను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు మాట్లా డుతూ ఈ పాస్ ద్వారా ఎంమార్పీ ధరలకే ఎరువులను విక్ర యించాలని సూచించారు. సత్తెనపల్లి మండల ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ డిఈ వి శ్రీనివాస్ రెడ్డి, సత్తెన పల్లి మండలం వ్యవసాయ అధికారి బి. సుబ్బారెడ్డి పట్టణ ఎస్ఐ జె శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

పెదకూరపాడు : మండలంలోని తాళ్లూరులో ఎరువుల దుకాణాలను పెదకూరపాడు మండలం మండల ప్రత్యేక అధికారి షేక్ మహబూబ్ సుభాని, తహశీల్దారు, మండల మెజిస్ట్రేట్ ఎన్.ధనలక్ష్మి, మండల వ్యవసాయాధికారి డి.కృష్ణయ్య, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు సంయుక్తంగా తనిఖీ చేశారు. మండలంలోని తాళ్లూరు గ్రామంలో శ్రీ లక్ష్మీ సాయి బాలాజీ ఏజెన్సీస్, విఘ్నేశ్వర ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ఎరువుల దుకాణాలు తనిఖీలు ఎరువుల లైసెన్సులు, కొనుగోలు బిల్లు లు, ఈపాస్ మెషిన్‌నిల్వ, భౌతిక ఎరువుల నిల్వలు పరిశీలిం చారు. ఎరువులు కొనే ప్రతి రైతుకు విధిగా బిల్లు ఇవ్వాలని, స్టాకు రిజిస్టర్ క్రమం తప్పకుండా రాయాలని, గరిష్ట చిల్లర వరకు మించి ఎరువుల అమ్మరాదని అట్లు అమ్మినా చట్టపర చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మదర్ థెరిస్సాకు ఘన నివాళులు

ప్రజాశక్తి - మాచర్ల

ప్రపంచ మానవాళికి మదర్ థెరీసా జీవితం ఆదర్శనీయమని అందుకే ఆమెను ప్రపంచ విశ్వమాతగా పిలవబడుతుందని మదర్ థెరీసా సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శిలు గాదె కిరీటిరెడ్డి, మోర భాస్కర్ రెడ్డి తెలియజేశారు. మదర్ థెరీసా జయంతి సందర్భంగా సేవా సమితి ఆధ్వర్యంలో ప్రధాన రోడ్డులోని మదర్ థెరీసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె చేసిన సేవలకు గానూ భారత ప్రభుత్వం భారతరత్న అవార్డును ఇచ్చి గౌరవించిందని తెలిపారు. మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఎరబోతుల శ్రీనివాసరావు, సిస్టర్ అనిత, కసిరెడ్డి శాంతిరెడ్డి, ముత్యాల పాపిరెడ్డి, అందుకుల చంద్రయ్య, దుగ్యం పూడి శౌరెడ్డి, మార్తా విద్యార్థులు పాల్గొన్నారు.

రామకృష్ణసేవా సమితి ఆధ్వర్యంలో..

మాచర్ల శ్రీశైలం రోడ్డులోని స్వామి వివేకానంద సేవాశ్రమంలో విశ్వమాత మదర్ థెరీసా జయంతి ఉత్సవాలు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డాక్టర్ జీ.దాక్షాయణి హాజరై మదర్ తెరిసా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ జీ. దాక్షాయిని స్వామి ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి మాట్లాడారు. రిటైర్డ్ హెడ్ మాస్టర్ ముత్యాల పాపి రెడ్డి, ఈ. శ్రీహరి, గుంటూరు ప్రభావతి, టీ. ఇందిరాదేవి, ఆర్టీసీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డులోని మదర్ థెరిస్సా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో హాస్పిటల్ ఛైర్మన్ నాగోతు ప్రకాశరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మదర్ థెరిస్సా జయంతి వేడుకలలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మదర్ థెరిస్సా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డాక్టర్ నాగోతు ప్రకాశరావు ఎంఏఎం విద్యా సంస్థల ఛైర్మన్ మెదరమెట్ల రామశేషగిరిరావు, తెలుగు యువత నాయకులు కుమ్మెత కోటిరెడ్డి, దళిత సంఘాల నాయకులు గోదారమేష్‌కుమార్, రవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సేవకు ప్రతిరూపం అయిన మదర్ థెరిసా 115 వ జయంతి కార్యక్రమం జ్యోతిఫౌండేషన్ ఆధ్యర్యంలో మంగళ వారం నిర్వహించారు మదర్ థెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు బ్రెడ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది, న్యాయవాది, దివ్వెల శ్రీనివాసరావు, బక్క సుబ్బారావు, సి. హెచ్ . వీరబ్రహ్మం (ఏ.పి. వై.ఎస్.ఎస్.జిల్లా అధ్యక్షులు), జ్యోతి పౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులకు ప్రత్యేక కౌంటర్

ప్రజాశక్తి - మాచర్ల

వినాయక చవితి సెలవు రోజున కరెంట్ ఆఫీస్ నందు విద్యుత్తు బిల్లులు కట్టించుకునేందుకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు విద్యుత్ ఏఈ కోటేశ్వరరావు మంగళవారం తెలిపారు. విద్యుత్ వినియోగదారులు కట్టవలసిన ప్రస్తుత బిల్లులు, పాతబకాయిలు చెల్లించాలని కోరారు.

పాఠశాలకు బీరువా, కుర్చీలు వితరణ

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని చుక్కపల్లి వారి పాలెం గ్రామంలోని ఎలిమెంటరీ పాఠశాలకు గ్రామస్తులు వితరణగా ఇనుప బీరువా కుర్చీలు టేబుల్స్ అందజేశారు. మేకతోటి వెంకయ్య బుర్ర రామారావు గాలి గోపి అనువారు ఇనుప బీరువా బహూకరించగా ఆగిరి కిషోర్ కుర్చీలు టేబుల్స్ వితరణగా అందించారు. ఈ సందర్భంగా అధికారులు దాతలను సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారులు కే శ్రీనివాసరావు కె లక్ష్మీనారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.బ్రహ్మయ్య ఉపాధ్యాయిని అంజని ఎస్ఎంసి చైర్పర్సన్ జి గోపి మరియు బుల్ల మరియదాసు మదన్‌మోహన్ ప్రసాద్ పాల్గొన్నారు.

టిప్పర్ ఢీకొని రైతుకు గాయాలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని చింతలపూడి గ్రామానికి చెందిన రైతు దానబోయిన వెంకటేశ్వరరావుకు మంగళవారం టిప్పర్ ఢీకొట్టడంతో స్వల్ప గాయాలయ్యాయి. దుగ్గిరాల కో-ఆపరేటివ్ సొసైటీలో ఎరువులు తీసుకొని చింతలపూడి వెళ్తుండగా స్థానిక పాతలాకుల వద్ద తెనాలి నుండి విజయవాడ వైపు వెళుతున్న టిప్పర్ ఢీ కొట్టినది. టిప్పర్ యజమాని వైద్యం చేయిస్తామని తెలపడంతో కుటుంబ సభ్యులు అతనిని వైద్యం నిమిత్తం తీసుకెళ్లారు.

నేడు వినాయక ప్రతిమలు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేయనున్నారు. ఈనెల 27వ తేదీ ఉదయం 6 గంటలకు మిద్దె సెంటర్ వద్ద మంగళగిరి పట్టణ సిఐ కె.వీరాస్వామి ప్రతిమలు పంపిణీ చేస్తారని రోటరీ క్లబ్ మంగళగిరి అధ్యక్షులు పి.రాజశేఖర్ మంగళవారం తెలిపారు. వీటితో పాటుగా ఏకో పార్కు, మున్సిపల్ కార్యాల యం, ఇందిరానగర్, మిడ్‌వాలి సిటీ, లక్కీటవర్స్ (ఆత్మకూరు), బాలాజీ ఫార్చ్యూన్ టవర్స్ (ఆటోనగర్) చోట్ల మట్టి వినాయక ప్రతిమల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

చిరువ్యాపారులకు మంత్రి చేయూత

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గంలో చిరు వ్యాపారుల ఆర్థికాభివృద్ధికి మంత్రి నారా లోకేష్ కృషి చేస్తు న్నారని మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ అన్నారు. లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలాలకు చెందిన పలువురికి బడ్డీకొట్టులు, టిఫిన్, తోపుడుబళ్లు, ప్లాట్‌ఫామ్ రిక్షాలను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్య దర్శి షేక్ రియాజ్,షేక్ ఖదీర్‌బాషా (బుజ్జి)డిడ్ల సత్యా నందం, పేరంఏడుకొండలు, వంగరహనుమాన్, చెల్లూరి సత్య నారాయణ, భైరబోయిన శ్రీనివాసరావు, భైరబోయిన శివ శంకర్, తురక వీరశేఖర్, యుద్ధం అప్పారావు, ఎండీ ఆరిఫ్, తోటకరుణకుమార్, కోలా శ్రీనివాసరావు, రజియా బేగం, పి.సదాశివరావు పాల్గొన్నారు.

డెల్టా కాల్వలకు నీరు విడుదల

ప్రజాశక్తి - దుగ్గిరాల

కృష్ణ పశ్చిమ డెల్టాలోని కాల్వలకు పూర్తిస్థాయిలో సాగు నీటిని విడుదల చేస్తున్నారు. ఇటీవల వర్షాలకు పొలాల్లో నీరు బయటకెళ్లేందుకు కాల్వలకు సాగునీటి సరఫరా పూర్తిగా నిలిపివేశారు. ప్రస్తుతం వరి పైరుకు నీరు అవసరం కావడంతో నీటిని విడుదల చేస్తున్నట్లు సెంట్రల్ సబ్‌డివిజన్ డిఈ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. డెల్టా ప్రధాన కాల్వ బకింగ్ హామ్ కెనాల్‌తో పాటు పంట కాలువలు నిండుగా ప్రవహిస్తున్నాయి. డెల్టా ప్రధాన కాల్వ పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 8400 క్యూసెక్కులు కాగా మంగళవారం 8216 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. దీనితోపాటు రేపల్లె కాల్వకు 1986, నిజాంపట్నం తూర్పు కాల్వకు 970, నిజాంపట్నం పశ్చిమ కాల్వకు 292, నిజాంపట్నం పడవల కాల్వకు 530, హైలెవెల్ ఛానల్‌కు 310, తుంగభద్ర కాల్వకు 3280 క్యూసెక్కుట చొప్పున నీటిని విడుదల చేశారు.

ఆ రోడ్డులో ప్రయాణిస్తే ఒళ్లుతోపాటు జేబూ గుల్ల..!

చిన్న కొండ్రుపాడు మార్గమధ్యంలో ప్రమాదకరమైన గుంత

తిక్కిరెడ్డి పాలెం నుంచి యనమదల వెళ్ళే రోడ్డులో నిలిచిన నీరు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు రోడ్డులో ప్రయాణమంటే బళ్ళు, ఒళ్ళు గుల్ల అవుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంలో ఉన్న యనమదల నుంచి తిక్కిరెడ్డి పాలెం, చిన్నకొండ్రుపాడు నుంచి ప్రత్తిపాడు, ప్రత్తిపాడు నుంచి గొట్టిపాడు, వంగిపురం నుంచి ఏ.బి పాలెం అడ్డరోడ్డు వరకు ఉన్న రోడ్లన్నీ దాదాపు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆయా ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎక్కువగా ప్రత్తిపాడు మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వస్తూ, పోతూ ఉంటారు. రోడ్డు మార్గాలలో బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆటోలు, సొంత ద్విచక్ర వాహ నంపై ప్రయాణం చేస్తుంటారు. రోడ్డు దెబ్బతిని రెండు దశా బ్దాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆ మార్గంలో వెళ్లాల్సి వస్తే బండి ఎప్పుడు ఆగిపోతుందోనని భయపడుతూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. శుభకార్యాలకు గ్రామాలకు వెళ్లాలంటే రోడ్లు చూసి భయపడుతున్నారు. తాము అధికారంలోకి వస్తే రోడ్డు మరమ్మతులు చేపడతామని ఎన్నికల ముందు చెప్పిన నాయకులు ఎవరూ ఆ తర్వాత అటువైపు చూడలేదు. సమస్య ఎమ్మెల్యే, ఎంపీలకు తెలిపినా ప్రయోజనం లేదని అంటున్నారు. ఈ రోడ్డు మార్గంలో ఎక్కువగా రెక్కాడితే కాని డొక్కాడని వ్యవసాయ కూలీలు, ఇతర కూలీలు ప్రయాణిస్తుంటారు. వారి వాహనాలు మార్గ మధ్యంలోనే ఆగిపోతున్నాయి. వాటి మరమ్మతుకు రూ. 3వేలకు పైగా ఖర్చవుతోందని వాపోతున్నారు. బండి సర్వీస్ సాధారణంగా రెండు నెలలకోసారి చేయిస్తారు. అయితే ఇప్పుడు వారానికోసారి చేయించాల్సి వస్తోందని చెబుతున్నారు. ఆటోల పరిస్థితి కూడా ఆధ్వా నంగా ఉంది. ఆటో ప్రయాణించే సమయంలో గుంతలు, గతుకులు ఎదురైనపుడు ఒకరిపై ఒకరు పడిపోవడం లేదా సైడ్‌వాల్‌కి పొడుచు కోవడం జరుగుతోందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పం దించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఏకలవ్యుడి విగ్రహానికి నివాళి

ప్రజాశక్తి - తాడేపల్లి

భారత ఇతిహాస చరిత్రలో ఏకలవ్యుడు తన కంటూ ఓ చరిత్ర లిఖించిన మహానుభావుడని పలువురు వక్తలు కీర్తించారు. తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం ముందున్న ఏకలవ్య విగ్రహం ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ ఏకాగ్రతకు, కఠోర దీక్షకు, క్రమశిక్షణకు ఆయన మారుపేరుగా నిలుస్తారని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటం ప్రభుత్వం ఏకలవ్యుని పేరు మీద స్థలం కేటాయించి, కళ్యాణ మండపం నిర్మించే యువజన చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి

ఏకలవ్యునికి నివాళి అర్పిస్తున్న అభిమానులు

నారా లోకేష్ చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కట్టవెంకటేశ్వర్లు, ఉయ్యాల రామకోటయ్య రామకోటయ్య, యు.బాబురావు, కె.కన్నారావు, ఈ.భాస్కరరావు, యు.సుబ్బారావు, కె.కళ్యాణి, జి పండు పాల్గొన్నారు.

ముందస్తు చవితి వేడుకలు

ప్రజాశక్తి -పెదనందిపాడు

13 సంవత్సరాలుగా ప్రతి వినాయక చవితి పండుగకు తమ ముత్తూట్ ఫిన్ కార్ప్ బ్రాంచ్ ద్వారా ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేస్తున్నామని బిఎం.జి.మార్కు తెలిపారు. ఉచితంగా మట్టి వినాయకులు పంపిణీ చేశారు. ఏబీ ఎం.సుశీల, వరలక్ష్మి, ఆంజనేయులు, రాజేష్, వంశీ, రమాదేవి, సురేంద్ర పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని

ప్రతి పండుగ పర్యావరణ హితం కావాలని మండల కేంద్ర మైన సెయింట్ జోసెఫ్ సీబీఎస్సీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సిస్టర్ డాక్టర్ సంధ్యారాణి అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పెదకాకాని వీధులలో ర్యాలీ నిర్వహించారు. మట్టి గణపతి బొమ్మలను ఉపయోగించాలని నినాదాలు చేశారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీఐ కె.శివరామకృష్ణ సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశమై సిఐ మాట్లాడారు. మండలంలో ఆయా ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్టించే రోజు నుంచి నిమజ్జనం వరకు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. మండపాల కమిటీల సభ్యులు, భక్తులు పోలీసులకు సహకరించి ప్రభుత్వ నిబంధనలు పాటించాలని కోరారు. ఏఎస్ఐలు జాన్‌కాన్ ముహుద్దీన్ రైటర్ రత్నదాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

కారంపూడి రోడ్డులో కాలువ కట్ట వద్ద ఉన్న గీతమ్స్ బ్లూమ్స్ ఏసీ క్యాంపస్ వినాయక చవితి ముందస్తు వేడుకలు నిర్వహించారు. గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరై విద్యార్థులకు వినాయక చవితి వేడుకలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారన్నారు. ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్థానిక గీతాంజలి స్కూల్స్ విద్యార్థులు వినాయక చవితి వేడుకలు పురస్కరించుకొని గణపతి రూపంలో చేసిన మానవహారం విశేషంగా అలరించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తేళ్ళ కృష్ణవేణి మాట్లాడుతూ చిన్నారులకుఇష్టమైన పండుగలలో వినాయక చవితి ఒకటి అని ఈ పండుగని ప్రతి ఒక్కరూ ఎంతో సంతోషంగా జరుపుకుంటారని అందుకే చిన్నారుల ఆనందం కోసం ఈ గణపతి మానవహారం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలను వాడి పర్యావరణ పరిరక్షించాలని కోరారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ నియోజకవర్గం, పల్నాడుతో పాటు రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రంలో మొదటిసారిగా వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ చూపిన మంత్రి లోకేష్‌కు ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మట్టి వినాయక ప్రతిమలను భక్తులకు పంపిణీ చేశారు. ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్న గణేష్‌సెంటర్ ఉత్సవ విగ్రహకమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను ఉపయోగించాలని కాలుష్య మండలి, పలు సేవాసంస్థలు ప్రజలలో చైతన్యం నింపుతున్నారు. వీరు ఉచితంగా విగ్రహాలను పంపిణీ చేశారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలను నిర్వాహకులు విధిగా ఏర్పాటు చేయాలని పట్టణ డిఎస్పీ ఎం.హనుమంతరావు సూచించారు. ఆయన సమావేశంలో మాట్లాడారు తాగుబోతులు మండపాల వద్ద అల్లరి చేస్తే తక్షణమే పోలీసుల కు సమాచారం ఇవ్వాలన్నారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

266వ రోజుకు కార్మికుల దీక్షలు

ప్రజాశ క్తి - తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారానికి 266 రోజుకు చేరుకున్నాయి. దీక్షలను కార్మిక నాయకుడు కే స్టీవెన్, కమిటీ సభ్యులు ఎస్.సుబ్బారావు, కే.ఆదినారాయణ, తుపాకుల నాగేశ్వర రావు ప్రారంభించారు. దీక్షలలో ఉప్పు కాసమ్మ, మొలక శారద, దర్శి నాగమల్లీశ్వరి, వేము రిబ్కా, డి రమణమ్మ కూర్చున్నారు, ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ మాట్లాడుతూ ఫ్యాక్టరీలో పని చేసి, రావలసిన నష్ట పరిహారం అందక, ఆర్థికం సహకరించక, ప్రకాష్‌నగర్‌లో నివాసం ఉంటున్న దుగ్గిరాల. వెంకటరత్నం అనే మరో సిమెంట్ కార్మికుడు గుండె పోటుతో మరణించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటరత్నం మృతికి సంతాపం తెలిపారు. షైక్ సుభాని, ఎం.ఆశీర్వాదం, వై సాంబశివరావు, బి.సూర్యప్రకాష్, పి.హనుమంతరావు, డి.మాణిక్యారావు, మహిళలు పాల్గొన్నారు.

సమిత్వ సర్వే పరిశీలన

ప్రజాశక్తి - చేబ్రోలు

మంగళవారం శుద్ధపల్లి గ్రామంలో సమిత్వ సర్వేను తెనాలి డిఎల్‌పి ఓ.స్వరూపరాణి పరిశీలించారు. రెవిన్యూ పంచాయతీ రాజ్, సచివాలయ సిబ్బంది సంయుక్తంగా గ్రామ కంఠకలోని నివాస గృహాల సర్వే కొలతలు తీయి స్తారని తెలిపారు. సర్వే అనంతరం వివరాలను సచివాల యంలో ప్రదర్శించి, ఎలాంటి అభ్యంతరాలు లేనివారు యాజమాన్య ఆస్తి ధ్రువపత్రం పొందవచ్చని తెలిపారు. గ్రామకంఠంలో నివాసముంటున్న ప్రజలు స్థల విష యంలో వివాదాలు లేకుండా సర్వే సిబ్బందికి సహకరిం చాలని కోరారు. సిబ్బంది సర్వే కొలతలను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.శ్రీనివాసరావు, పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి - దుగ్గిరాల

పేదలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని టిడిపి మండలాధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత అన్నారు. విద్యాశాఖ, ఐటి మంత్రి నారాలోకేష్ బ్రాహ్మణి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని మంగళ వారం నిర్వహించారు. 250మంది పేదలకు ప్రత్యేక భోజనాలను ఏర్పాటు చేశారు. టిడిపి నాయకులు గద్దె శ్రీనివాస్ మాట్లాడుతూ ఆ దంపతులకు ఆయుషు, ఆరోగ్యం సుఖసంతోషాలు ప్రసాదించాలని కోరారు. రాష్ట్ర టిడిపి విభాగ వాణిజ్య కార్యదర్శి గూడూరు వెంకటరావు ఎంపీపీ షేక్ జబీన్ యాడ్ చైర్మన్ ఉన్నం ఝాన్సీ జంపాల నరేంద్ర వాసిరెడ్డి వినోద్ నక్క చిరంజీవి దేవరపల్లి చంటి ఎన్.రవి కరీముల్లా నాయుడు బాబురావు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా సమానత్వ దినోత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరిలోని నిర్మల ఫార్మసీ కళాశాలలోఉమెన్‌సెల్, ఎన్ఎస్ఎస్‌సెల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 26న అంతర్జాతీయ మహిళా సమానత్వ దినోత్సవం నిర్వహించారు. ఈ ముఖ్య అతిథిగా వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బొల్లినేని కీర్తి హాజరై ప్రసంగించారు. సమాజ అభివృద్ధిలో మహిళ ల పాత్ర అపూర్వమని, మహిళా విద్యా విస్తరణ తోనే సమానత్వం సాధ్య మవుతుందని పేర్కొన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి.నిర్మలజ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాముల రెడ్డి, వివిధ విభాగాధిపతులు అతిథిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. జాతీయసేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రేఖానరేష్‌బాబు, , బి.ఫార్మసీ, ఫార్మా-డి, డి.ఫార్మసీ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ జెండర్ ఈక్వాలిటీ క్లబ్ స్టూడెంట్ కోఆర్డి నేటర్లు అక్సాసాత్విక, కె.హర్షవర్ధన్, బి.సృజన, జి.కీర్తి, కే.కరుణా కర్, కార్యక్రమాన్ని ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ ఆర్.రత్నమంజుల, అధ్యాపకులు జ్యోతి పాల్గొన్నారు.

గుంటూరులో మూడ్రోజులు నీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో ఆగస్టు 31, సెప్టెంబర్ 1, 2 తేదీల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. 31న ఉదయం సరఫరా అనంతరం నెహ్రూనగర్ రిజర్వాయర్ నుండి హెచ్ఎల్ఆర్ రిజర్వాయర్ తాగునీటి సరఫరా జరిగే 900 ఎంఎం డయా పైప్‌లైన్‌కు నెహ్రూనగర్ పంప్‌హౌస్, సంజీవయ్య నగర్ రైల్వే గేటు వద్ద ఇంటర్ కనెక్షన్ చేయాడానికి జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు సిద్ధం చేశారన్నారు. పైప్‌లైన్ ఇంటర్‌కనెక్షన్ పనులకోసం తక్కెళ్లపాడు హెడ్‌వాటర్ వర్క్స్‌లోని ఫిల్టరేషన్ పాయింట్ నిలిపివేయడం జరుగుతుందన్నారు. దీనివలన 31వ తేదీ సాయంత్రం నుండి సెప్టెంబర్ 2వ తేదీ ఉదయం వరకు త్రాగునీటి సరఫరా అంతరాయం కలుగుతుందని, 2వ తేదీ సాయంత్రం పాక్షికంగా 3వ తేదీ ఉదయం నుండి యధావిధిగా సరఫరా జరుగుతుందని తెలిపారు. పనుల వలన నగరంలోని హెచ్ఎల్ఆర్, స్తంభాలగరువు, గుజ్జనగుండ్ల, ఏటి అగ్రహారం, ఏఎంసి, హౌసింగ్ బోర్డ్ కాలనీ, కోర్ట్ కాంపౌండ్, కెవిపి కాలనీ, వికాస్ నగర్, శ్యామల నగర్, హనుమయ్య నగర్, నెహ్రూ నగర్, రాజీవ్ గాంధీ నగర్, బొంగరాలబీడు, వసంతరాయపురం, శారదా కాలనీ, రెడ్డిపాలెం, గోరంట్ల, నగరాలూ తదితర ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకి అంతరాయం కలుగుతుందన్నారు. కావున ప్రజలు సహకరించి, ముందస్తు ఏర్పాట్లు చేసు కోవాలని తెలిపారు.

బార్ల లైసెన్సుల దరఖాస్తులకు గడువు పొడిగింపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మద్యం విక్రయాలకు బార్ల లైసెన్సుల మంజూరుకు దరఖాస్తుల గడువును ఈనెల 29 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం మంగళవారం నిర్ణయం తీసుకుంది. ఈమేరకు జిల్లా అధికారులకు ఉన్నతాధికారులు సమాచారం ఇచ్చారు. ఎక్సైజ్ శాఖ బార్ల లైసెన్సుల మంజూరుకు దరఖాస్తులను ఆహ్వానించగా వ్యాపారుల నుంచి స్పందన రాకపోవడంతో గడువు పొడిగించారు. వాస్తవంగా ఈ గడువు మంగళవారం సాయంత్రం ముగిసింది. గత 9 రోజుల్లో మొత్తం 159 బార్లకు 69 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో బార్‌కు నాలుగు దరఖాస్తులు రావాలని నిబంధన పెట్టారు. ఒక్కో బార్‌కు నాలుగు దరఖాస్తుల చొప్పున మొత్తం 159 బార్లకు 636 దరఖాస్తులకు గాను మంగళవారం సాయంత్రం వరకు కేవలం 69 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. గుంటూరు జిల్లాలో 110, పల్నాడు జిల్లాలో 49 బార్లకు అనుమతించారు. గుంటూరు జిల్లాలో 18 బార్లకు 47, పల్నాడు జిల్లాలో 9 బార్లకు 22 దరఖాస్తులు అందాయి. దీంతో 29తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించి 30వ తేదీన గుంటూరు, పల్నాడు జిల్లా కలెక్టర్ల సమక్షంలో లాటరీ తీసి లైసెన్సులను ఖరారు చేయనున్నారని అధికారులు తెలిపారు.

సుమేధా హైస్కూల్లో మదర్ థెరిస్సా జయంతి

ప్రజాశక్తి-గుంటూరు

నివాళి అర్పిస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు, స్కూల్ డైరెక్టర్

స్థానిక ఎన్‌జిజిఒ కాలనీ లోని సుమేధా హైస్కూల్లో మంగళ వారం మదర్‌థెరిస్సా జయంతి సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటి నియల్ ప్రెసి డెంట్ ఆత్కూరి వీర రాఘవ, సెక్రెటరీ సంతోష్ కుమార్, మలినేని పెరుమాళ్లు గ్రూప్ ఆఫ్ కాలేజి చైర్మన్ మలినేని పెరుమాళ్లు, ఏడుకొం డలు, వాసు, మహేంద్రరెడ్డి ఆధ్వర్యంలో 8, 9వ తరగతి విద్యార్థులతో నూతన స్టూడెంట్ క్లబ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం రాంబాబు, ఉపాధ్యాయులు, మదర్‌థెరిస్సా చిత్రపటానికి నివాళి అర్పించారు.

ఉపాధిని కమిషనర్ ఉద్దేశపూర్వకంగానే దెబ్బతీస్తున్నారు

ప్రజాశక్తి-గుంటూరు

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న చిరువ్యాపారి గంజి దేవి

గుంటూరు నగర కమిషనర్ ఉద్దేశ పూర్వకంగా మాకు ఉపాధి లేకుండా చేస్తున్నారని తెనాలి, సుల్తానబాద్‌కు చెందిన గంజి దేవి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళ వారం కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నగరంపాలెం పోలీస్‌పెరేడ్ మైదానం బయట 15 ఏళ్ల నుంచి చిరు తినుబండారాలు అమ్ముతూ జీవనోపాధి పొందుతున్నానని తెలిపారు. గతంలో మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది ఎవ్వరూ మమ్మల్ని ఇబ్బంది పెట్టలేదన్నారు. ప్రస్తుత కమిషనర్ మాపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని వాపోయారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది అని చెప్పి అక్కడ నుంచి వ్యాపారాన్ని తొలగించారన్నారు. దీంతో కోర్టు ఆవరణబయట ఏర్పాటు చేసుకున్నామని, కానీ అక్కడ కూడా వద్దని హెచ్చరించారని తెలిపారు. దీంతో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, కలెక్టర్, పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవిని కలిసి మా సమస్యను విన్నవించగా వారు సానుకూలంగా స్పందించి అక్కడే వ్యాపారం చేసుకోమని అనుమతి ఇచ్చారని తెలిపారు. కానీ ఈనెల 24న కమిషనర్ నేరుగా అక్కడికి వచ్చి ఎవరు చెప్పినా ఇక్కడ దుకాణాన్ని ఏర్పాటు చేయడాన్ని ఒప్పుకోనని స్పష్టం చేసి అక్కడ ఉన్నటువంటి తినుబండారాలను ట్రాక్టర్లో వేసి, తీసుకొని వెళ్ళిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన దుకాణాలను ఏమీ చేయకుండా కేవలం మమ్మల్ని మాత్రం వేధిస్తున్నారన్నారు. మా కుమారుడు అనారోగ్యంతో బాధపడుతున్నారని, దీనిపైనే ఆధారపడి బ్రతుకుతున్నామని కలెక్టర్ స్పందించి మాకు తగు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి : ఎస్‌పి

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న ఎస్‌పి సతీష్‌కుమార్

యువతను చెడుమార్గం పట్టిస్తున్న మత్తు పదార్థాల వినియోగం రోజురోజుకు పెరుగుతోందని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ అన్నారు. వింజనంపాడులోని కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో మంగళవారం డ్రగ్స్, సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏటా కొత్తగా ఆరేడు శాతానికిపైగా డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని చెప్పారు. చిన్న అలవాటుగా మొదలై, ప్రమాదకర వ్యసనంగా మారుతుందని చెప్పారు. గంజాయి, నల్లమందు, హెరాయిన్, కొకైన్ వంటి మాదకద్రవ్యాలు కొన్నాళ్లుగా నగరాలు, పట్టణాల్లోనూ నల్లబజారులో దొరుకుతున్నాయని, కోడ్ లాంగ్వేజీలో చలామణి అవుతున్నాయని అన్నారు. ఈ చీకటి వ్యాపారంలో దిగి అక్రమార్కులు దండిగా సంపాదిస్తుంటే, వాటిని తీసుకున్న యువత జీవితాలను నాశనం చేసుకుంటుందన్నారు. కావున యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండి, పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని, జీవితాన్ని ఉన్నత స్థితిలో ఉంచుకోవటానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. అలాగే ఇటీవల కాలంలో సైబర్ మోసాలు బాగా పెరిగిపోయాయని, ముఖ్యంగా వద్ధులు, మహిళలను లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరగాళు రెచ్చిపోతున్నారన్నారు. రకరకాల పేర్లతో ఏమార్చి ప్రజలను దోచుకుంటున్నారని, బ్యాంకులు, క్రెడిట్ కార్డులతో మోసాలకు పాల్పడుతూ భారీగా డబ్బులు కొట్టేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పథకాల పేర్లతోనూ మోసాలకు పాల్పడుతున్నారు. అటువంటి మోసాల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సౌత్ డివిజన్ డిఎస్పి జి.భానోదయ, ప్రతిపాడు పిఎస్ సిఐ నాగేశ్వరరావు, వట్టిచెరుకూరు పిఎస్ సిఐ ఎం.రామ్‌నాయక్, కళాశాల చైర్మన్ కోయ సుబ్బారావు, కార్యదర్శి కోయ శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు , విద్యార్థులు పాల్గొన్నారు.

ఎఎస్ఐ, హోం గార్డులకు ఎస్‌పి అభినందనలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

హైదరాబాద్‌లో ఈనెల 23, 24 తేదీల్లో నిర్వహించిన మారథాన్ పరుగులో పతకాలు నల్లపాడు ఎఎస్ఐ రాజశేఖర్, హోంగార్డు కిషోర్‌ను మంగళవారం జిల్లా ఎస్పి సతీష్‌కుమార్ అభినందించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో వీరిని సన్మానించారు. రాజశేఖర్‌బాబు 4గంటల 59 నిమిషాలు, కృష్ణకిషోర్ 5 గంటల్లోపే పరుగు పందెంలో ప్రతిభ కనబర్చి మెడల్స్ సాధించడంపై ఎస్పి ప్రశంసించారు. దాదాపు 2000 మంది పాల్గొన్న ఈ పూర్తి మారథాన్ పరుగులో పాల్గొని కేవలం 5 గంటల్లోనే పరుగును పూర్తి చేసిన రాజశేఖర్, కిషోర్‌ను అభినందించి భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

మట్టి ప్రతిమలతో పర్యావరణం పరిరక్షణ

పలు కళాశాలల్లో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

టిజెపిఎస్‌లో : స్థానిక టిజెపిఎస్ కాలేజిలో సోమవారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మట్టిగణపతి ప్రతిమలు కళాశాల అధ్యాపకులకు, విద్యార్థులకు ఉచితంగా అందచేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.హెచ్ కామేశ్వరశాస్త్రి తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండంట్ కె.వి.బ్రహ్మం మాట్లాడుతూ వినాయకచవితి ప్రకృతి పండుగ అని, ప్రతి ఒక్కరూ పర్యావరణ హితమైన పండుగను నిర్వహించుకోవాలని, మట్టితో తయారు చేసిన ప్రతిమలనే ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో పీజీ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి, వైస్ ప్రిన్సిపాల్ ఏ.భానుమురళి, గుంటూరు జిల్లా జాతీయసేవా పథకం నోడల్ అధికారి డాక్టర్ జె.వి సుధీర్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు. (ప్రజాశక్తి-గుంటూరు)

వినాయక ప్రతిమలు అందచేస్తున్న కళాశాల సెక్రెటరీ

ప్రతిమలను పంపిణీ చేస్తున్న రామకృష్ణ ప్రభు, శ్రీనివాసరావు

చలమయ్య కాలేజీలో ..

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య కర్నూరపు వెంకటనారాయణ డిగ్రీ కాలేజిలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల విద్యార్థులకు మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాపూజీ కమిటీ కార్యదర్శి కర్నూరపు రామకృష్ణప్రభు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలనే పూజకు వినియోగించాలని కోరారు. రసాయనాలతో కూడిన విగ్రహాలు వాడటం వల్ల నీరు కలుషితం అవుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ అధికారులు ఎ.శ్రీధర్, వై.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అభ్యుదయ కాలేజి ఆధ్వర్యంలో

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక లక్ష్మీపురంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా ఎదరుగా అభ్యుదయ మహిళా విద్యా సంస్థలు, ఎసిఎంఇ స్కూల్ ఆధ్వర్యంలో మంగళవారం మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. విగ్రహాలలో విత్తనం వేసి ప్రతిమలు తయారు చేశారు. కళాశాల విద్యార్థినులు, ఆక్మే స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రజలకు ప్రతిమలను పంపిణీ చేశారు.

కెఎల్‌పి స్కూల్లో ముందస్తు వినాయకచవితి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్లో ముందస్తు వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు, మట్టి వినాయక ప్రతిమలను పూజకు వినియోగించాలని కోరారు. ప్రిన్సిపాల్ జి.రత్తయ్య విద్యార్థులతో ప్లాస్టిక్ సంచులు వాడబోమని, మట్టి వినాయక ప్రతులనే పూజిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు గేయాలు ఆలపించి, నృత్యాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఏఒ వెంకటారావు, ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేడుకలో విద్యార్థులతో ప్రిన్సిపాల్